Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 241 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, గురువారం 25-09-2025 పేజీలు : 12 వెల : 2/-

# మోడీ..ఫెయిల్



పట్నా : ప్రధాని మోడీ అహంకారం కారణంగా భారత విదేశాంగ విధానం కుప్పకూలిందని, దేశం దౌత్యపరంగా ఏకాకి అయిందని, కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)సమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానంలో ఈ విమర్శలను చేసింది. అదేవిధంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సరవణ (సర్) ప్ర క్రియ ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చే సింది. ఈ సమావేశంలో మాజీ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలెట్, పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్ , బీహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు. భారత విదేశాంగవిధానం కుప్పకూలడం పట్ల తాము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొన్నారు.

2




## హైదరాబాద్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్

హైదరాబాద్ : హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్,


మిగతా 2లో



## మంచుకొండల్లో హింసాగ్ని

లెహ్ : కేంద్ర ప్రాంతం లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాల ని, లద్దాఖ్‌ను భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో బుధవారం భా రీ ఎత్తున చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారా యి. ఈ ఆందోళనలను అడ్డుకునేందుకు ఆందోళన కారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించిన భద్రతాబలగాలకు, ఆందోళన కారులకు మధ్య తలెత్తిన సంఘర్షణలు చివరకు కాల్పులకు దారి తీయడంతో నలుగురు ప్రాణాలు కోల్పో గా, 70 మంది తీవ్రంగా గాయపడ్డారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 ని బీజేపీ నేతృత్వం లోని ఎన్‌డిఏ ప్రభుత్వం 2019 ఆగస్టు 5 న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసం ఎప్పటినుంచో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రహోదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు బుధవారంలేహ్ నగర వీధుల్లోకి వచ్చారు. నిరసనలు హింసాత్మకంగా మారి రాళ్లు రువ్వడం, బీజేపీ కార్యాలయానికి, పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారు. వారిని కట్టడి చేసేందుకు పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారు. ఇంకా అల్లర్లు ఆగకపోవడంతో భద్రతా దళాలు కాల్పులు చేయవలసి వచ్చింది. అక్కడ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతుగా సెప్టెంబర్ 10 నుంచి నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. లద్దాఖ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) యువజన విభాగం 35 రోజుల నిరాహార

మిగతా 2లో



## పక్కదోవ పడుతున్న కొలీజియం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రస్తుత కొలీజియం వ్యవస్థ తీరుతెన్నుల పట్ల సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబి ఎ) తీవ్ర అసంతృప్తి , ఆందోళన వ్యక్తం చేసింది. కొలీజి యం ద్వారా ఇప్పుడు సుప్రీంకోర్టు, హైకోర్టులకు జరుగుతున్న న్యాయమూర్తుల ఎంపిక, నియామకాల ప్ర క్రియ బాగా లేదని న్యాయవాదుల అత్యున్నత సంఘం ఆక్షేపించింది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించేందుకు ఏర్పాటు అయ్యే కొలిజీయం పనితీరు ఇప్పుడు పక్కదోవ పట్టినట్లు అయిందని, పలు సవాళ్లకు దారితీస్తోందని ఎస్‌సిబిఎ అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ , న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు రాసిన లేఖలో తెలిపారు. ప్రతిభ ప్రాతిపదికన జడ్జిల ఎంపిక జరగాల్సి ఉంది. అదే విధంగా అన్ని స్థాయిలో

మిగతా 2లో

## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్: గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మెరిట్ లిస్ట్ రద్దుపై హైకోర్టు స్టే విధిస్తూ చీఫ్ జస్టీస్ ధర్మాసనం బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. గతంలో సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. తుది తీర్పునకు లోబడి ఉత్తర్వులు కొనసాగుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే గ్రూప్ 1 నియామకాలు జరుపుకోవచ్చంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో టిజిపిఎస్‌సికి భారీ ఊరట లభించినట్లు అయింది. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని, ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ పరీక్షల

మిగతా 2లో



2

## హద్దుమీరితే కూల్చేయండి

## రైతు ద్రోహి కాంగ్రెస్



హైదరాబాద్ : అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. 'రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం అని స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కరీంనగర్‌కు చెం దిన ప్రముఖ డాక్టర్ దంపతులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి (సీనియర్ గైనకాలజిస్ట్) కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సం దర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన స మావేశంలో కేటీఆర్ , కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వా ల వైఫల్యాలను ఎండగట్టారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో

మిగతా 2లో

# మోడీ..ఫెయిల్

స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ప్రభుత్వాలు విదేశాంగ విధానంలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వ చ్చాయని తీర్మానం పేర్కొంది.ప్రస్తుత మోడీ ప్రభుత్వం అమెరికా కు వ్యతిరేకంగా చైనా వైపు మొగ్గుచూపేందుకు అనుసరిస్తున్న బుద్ధితక్కువ ఊగిసలాటవల్ల భారత విదేశాంగ విధానం స్వతంత్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లుతోందని, ఆయా ప్రభుత్వాల కృషి బూడిదపాలవుతోందని తీర్మానంలో పేర్కొన్నారు. వాణిజ్యం విషయంలో తన హెచ్చరికలవల్లనే భారతదేశం ఆపరేషన్ సిందూర్ నిలిపివేసిందని అమెరికా ప్రెసిడెంట్ పదే పదే చెబుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ విషయంలో మోడీ సర్కార్ నిజాయతీగా వ్యవహరించేందుకు నిరాకరిస్తోందని కాంగ్రెస్ పేర్కొంది. భారత ప్రభుత్వం బేరసారాలు సాగిస్తున్నా ట్రంప్ భారత ఎగుమతులపై అధికసుంకాలను ప్రకటించాడని, దీనివల్ల భారతీయ కీలక పరిశ్రమలపై పె ద్ద దెబ్బ తగిలిందని సీడబ్ల్యూసీ తీర్మానం పేర్కొంది. అ మెరికా ప్రభుత్వం వందలాది మంది భారతీయులను అవమానించినా, వారి చేతులకు బేడీలు వేసి సైనిక విమానంలో అతి దారుణంగా భారతదేశానికి పంపినా మోడీ సర్కార్ పల్లెత్తు మాట అనలేదని, నిరసన తెలుపలేదని కాంగ్రెస్ దుయ్యబట్టింది.

గతంలో ట్రంప్ భారతీయులను నియమించుకోవద్దని మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి అమెరికా సంస్థలను కోరిన విషయాన్ని ప్రస్తావించింది. ఇప్పుడు ట్రంప్ హెచ్ -1బి వీసా విధానంలో పెను మార్పులవల్ల అమెరికా లోని లక్షలాది మంది భారతీయ పౌరుల భవిష్యత్ ప్రమాదంలో పడిందని సీ డబ్ల్యూ సీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సంక్షోభాల ని వారణకు చైనా వైపు మొగ్గుచూపే ప్రభుత్వ ప్రయత్నం అత్యంత దారుణమైనదని కాంగ్రెస్ తీర్మానం పేర్కొం ది. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, జాతీయ భద్రతకు చైనా పెద్దముప్పును కలిగిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. చైనా భారతీయ భూభాగాలను అక్రమించడం, కీలక గస్తీ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని సర్కార్ నిరాకరిస్తున్నా, అనదికార వర్గాలు ధృవీకరిస్తున్న అంశాన్ని సిడబ్ల్యూసీ ప్రస్తావించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ కు చైనా అధికారులు ఇచ్చిన మద్ద తు, ఆయుధ సహాయం విషయాన్ని గుర్తు చేస్తూ, ఇది మన భూభాగాన్ని చుట్టుముట్టే ముప్పు గా పరిణమించగలదని హెచ్చరించింది.ఆర్థికంగా చైనా దిగుమతులు ఇమ్మడి ముమ్మడిగా పెరిగిపోయాయని, ఇది వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకునే చైనాపై భారతదేశం ప్రమాదకరంగా ఆధారపడేలా చేసిందని సిడబ్ల్యూసీ విమర్శించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన అధ్యక్షోపన్యాసంలో రానున్న బీహార్ ఎన్నికలు మోడీ అవినీతి సర్కార్ పతనానికి నాంది కాగలవని పేర్కొన్నారు. డిబ్ల్యూసీ వేదికగా ఖర్గే బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితిశ్ కుమార్‌ను బీజేపీ మానసికంగా రిటైర్ చేసిందని, ఆ యనను అనవసర భారంగా భావిస్తోందని ఎద్దేవా చే శారు. ఓట్ల చోరీ, ఆర్థిక మందగమనం, నిరుద్యోగం, స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి పలు అంశాలపై బీజేపీని ఖర్గే తీవ్రంగా దుయ్యబట్టారు. అమెరాకా ప్రెసిడెంట్ డోనా ల్ట్ ట్రంప్ ఇటీవల ప్రకటనలు, భారతదేశానికి ఇబ్బంది కరంగా తీసుకుంటున్న చర్యలను కూడా స్పష్టం చేశా రు.ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. మోడీదౌత్య వైఫల్యం ఫలితంగానే అంతర్జాతీయ స్థాయిలో మన సమస్యలు ఎదుర్కొంటోందని విమర్శించారు. మోడీ నా స్నేహితులు అని చెప్పుకునే వారే, అనేక ఇబ్బందుల్లో నెడుతున్నారని ఖర్గే విమర్శించారు. ఓటు చోరీ , ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ అంశంపై బీజేపీని, ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాను అధికారికంగా తారుమారు చేస్తున్నప్పుడు బీహార్ లో విస్తృత స్థాయిలో సిడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడం, దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, కాంగ్రెస్ చిత్తశుద్ధిని, ప్రతిజ్ఞతను పునరుద్ఘాటించడం అవసరమని ఖర్గే అన్నారు. ఓట్లచోరీ అంశా న్ని లేవనెత్తిన తర్వాతే ఎన్నికల కమిషన్ ఓట్లదొంగతనం పై నిఘా పెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించా రు. అలంద్ లో ఓట్ల తొలగింపు పై కర్ణాటక సిఐడీకి అ ధారాలు అందిస్తారని ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను ప్రశ్నించారు.

ఓటర్ల జాబితా లో పేర్లు చేర్పు, లేదా తొలగింపు కోసం ఆధార్ ఆధారిత ధృవీకరణకు అవసరమయ్యే కొత్త ఈ వేరిఫికేషన్ ఫీచర్ ను ఈ సీ ప్రవేశ పెట్టిన విషయాన్ని రాహుల్ ప్ర స్తావించారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో అనేక ఓట్లను రద్దుచేయాలని రాహుల్ గాంధీ గతంలో డిమాండ్ చేశారు. రాష్ట్ర సిఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాతే ఓట్ల దొంగతనంపై దర్యాప్తు చేస్తున్నది.

# హైదరాబాద్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్

మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హెచ్ సి ఏ : హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అమెరికా, యూకేలో ప్రధాన కార్యకలాపాలను కొనసాగిస్తుంది. 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు, 3.16 లక్షల ఉద్యోగులు, వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు హెచ్‌సీఏ హెల్త్‌కేర్ సొంతం.

# పక్కదోవ పడుతున్న కొలీజియం

మ హిళలకు , ఇతర వర్గాలకు పారదర్శకత, సమానత ప్రాతిపదికన స్థానం కల్పించాల్సి ఉంది.ఇప్పుడు పలు హైకోర్టుల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందనే విషయాన్ని తాను ఈ లేఖలో తెలియచేస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుత విధానం సమగ్ర మార్పులలో తీవ్రజాప్యంతో పలు అనర్థాలు తలెత్తుతున్నాయి. జుడిషియల్ సమగ్రతకు , వ్యవస్థపై ప్రజా విశ్వాసానికి గండిపడుతోందని తెలిపారు. ఇప్పుడున్న ఎంపిక సిఫార్సులు, తరువాతి ని యామకాలలో అనేక నిర్మాణాత్మక కొట్టొచ్చే లోపాలు ఉన్నాయి. ఇవి న్యా యవ్యవస్థ వైఫల్యాలకు దారితీసే ప్రమాదం ఉందని లేఖలో ఆందోళన వ్య క్తం చేశారు. ఇక పలు హైకోర్టులలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం దక్క డం లేదు. వారు అత్యున్నత స్థానాలలో ఉండటం లేదు. ఇవన్నీ కూడా తా ము అధికారిక లెక్కల ప్రకారం తెలియచేస్తున్నామని, 2024 ఫిబ్రవరి గణాంకాల మేరకు చూస్తే హైకోర్టులలో మహిళా న్యాయమూర్తుల సంఖ్య ఉండాల్సిన కోటాతో పోలిస్తే 9.5 శాతం ఉంది. ఇక సుప్రీంకోర్టు జడ్జిల విషయంలో ఇది నామమాత్రంగా 2.94 శాతం నమోదు అయి ఉందని, ఈ తేడా ఎప్పటికి తీరుతుంది? న్యాయవ్యవస్థలోనే న్యాయం ఎప్పుడు జరుగుతుందని వికాస్ సింగ్ ఘాటుగా ప్రశ్నించారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్

పొట్టు పొట్టు కొట్టిస్తున్నారని, సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం. ఎస్సీ, ఎస్టీ, మానవ హ క్కుల కమిషన్ల దృష్టికి తీసుకు వెళతామన్నారు. రై తులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'? పాత రోజులు తెస్తానన్న రేవంత్‌రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీ ళ్లు తెప్పిస్తున్నాడని, ఈ దుస్థితి తెలంగాణకు ఎం దుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. 'జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నా రు. ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు త గ్గించి, ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ

డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలన్నారు. మో డీ, చంద్రబాబు ఆడిస్తున్నట్లు ఆడుతున్న కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. 'చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగ డ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో ని కాంగ్రెస్ ప్రభుత్వం అల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుం టే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధా లు ప్రచారం చేశారన్నారు. ఓటమిలో మన అధినాయకుడి తప్పు ఏమాత్రం లేదు..నాయకులుగా మనమే విఫలం అయ్యామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలవికానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు చేతులు ఎత్తేసిందని, దీనిని మనం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సం స్థల ఎన్నికలు సమీపిస్తోన్న వేళ బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు.పదేళ్ల పాటు మన నాయకుడు కేసీఆర్ బాగా పనిచేశారని, దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని అనే పనులు చేసి చూపించారని అన్నారు. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా నిలిపారని, అయినా ఓడిపోయామంటే అందుకు మనమే కారణమన్నారు. మన నాయకుడు బాగా పనిచేశారని, మనమే ప్రజలకు చెప్పుకోవడంలో విఫలం అయ్యామని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పార్టీ ఓటమిపై మన అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ గెలవడానికి కారణాలు ఏంటి?, మనం ఓడిపోవడానికి కారణాలు ఏంటి? అనే దానిపై అందరూ ఆరా తీయాలని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుం చి 8మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా అని కెటిఆర్ విమర్శించా రు. తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా కెసిఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు.అయితే అందరూ అలా అనుకోవడంతోనే కెసిఆర్ సిఎం కాలేకపోయారని కెటిఆర్ చెప్పుకొచ్చారు. బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చి న తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర త్వం అన్నారు. (

# గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని, లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పుఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. అందులో భాగంగా టిజిపిఎస్సి హైకోర్టును ఆశ్రయించింది. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో పలువురు హైకోర్టును ఆశ్రయించారు.ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల మొత్తం అందరిని శిక్షించడం సబబు కాదంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం నిశితంగా పరిశీలించింది. ఈ కేసు తీర్పులో వినియోగించిన పదాలు, చేసిన వ్యాఖ్యల పట్ల ధర్మాసనం సందేహాలు వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపించారు. గ్రూప్-1 మెయిన్స్ రీవాల్యువేషన్ చేయాలని సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చిందని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రీవాల్యువేషన్ అనేది సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం ఉంటుందే తప్ప రీ వాల్యువేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. పద్నాలుగు సంవత్సరాల తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరిగాయని వివరించగా, ఈ క్రమంలో హైకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. టిజిపిఎస్‌కు ఇంటిగ్రిటీ లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్‌లో ఉందని పేర్కొంది. ఇంటిగ్రిటీ అనేది చాలా సున్నితమైన పదమని, మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్ లాంటివి ఏమైనా జరిగాయా అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది.సింగిల్ జడ్జి తీర్పులో చాలా సున్నితమైన పదాలు ఉపయోగించారని హైకోర్టు అభిప్రాయపడింది. బయాస్, ఇంటిగ్రిటీ అనే పదాలు ఉపయోగించారని, బయాస్ అంటే ఎవరికైనా ఫేవర్ చేశారా? వాటికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా ? ఇలాంటి విషయాలపై తీర్పు ఇచ్చేటప్పుడు అన్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదా? 2014 నుండి అసలు గ్రూప్-1 రిక్రూట్‌మెంట్ జరగలేదా? 2014 నుండి టిజిపిఎస్సి ఎక్స్‌టెన్షల్‌లో ఉందా? వంటి పలు ప్రశ్నలు సంధించింది. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షక్షలకు వేరువేరు హాల్‌టికెట్లు జారీ చేయడాన్ని సింగిల్ బెంచ్ తీర్పులో తప్పుబట్టారని ఏజీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. హైదరాబాద్ కోఠి మహిళా వర్సిటీలో పురుషులకు మూత్రశాలలు లేవని అందుకే ఆ రెండు కేంద్రాలను మహిళలకే కేటాయించామని ఏజీ తెలిపారు. దివ్యాంగులకు సమీపంలో ఉన్న కేంద్రాలను కేటాయించామన్నారు. హాల్‌టికెట్ల జారీ విషయంలో టిజిపిఎస్సికి అధికారం ఉందని చెప్పగా, పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సిజె పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం మూల్యాంకనం జరగలేదని ఎంపిక కాని అభ్యర్థుల తరఫు న్యాయవాదుల వాదన పట్ల స్పందించిన సిజె జవాబు పత్రాలు చూడకుండా మూల్యాంకనం సరిగ్గా జరగలేదని ఎలా చెబుతారని ప్రశ్నించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది. అయితే తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సిజె జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తేల్చి చెప్పారు. న్యాయస్థానం స్టే విధించడంతో గ్రూప్ 1 ర్యాంకర్లకు ఊరట లభించింది.

## హద్దుమీరితే కూల్చేయండి

వాషింగ్టన్ : ప్రపంచంలోని రెండు బారీ శక్తుల మధ్య వివాదం ము దురుతోంది. నాటో కూటమి దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించి రష్యా ఫైటర్ జెట్లు దూసుకురావడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రష్యా విమానాలను కూల్చేస్తామన్నారు. ఆయన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సం దర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఆ తర్వా త ఓ విలేకరి " అలాంటి పరిస్థితుల్లో నాటోసభ్య దేశాలు, ర ష్యా వి మానాలన కూల్చేయాలా ? " అని ప్రశ్నించగా, దీనికి ట్రంప్ "అవు ను కూల్చేస్తాం " అని బదులిచ్చారు. ఇటీవల కాలంలో నాటో దేశాలై న పోలాండ్, ఎస్తోనియా సహా పలు నాటో సరిహద్దుల్లోకి రష్యా ఫైటర్‌జెట్లు చొరబడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ట్రంప్ రష్యా , ఉక్రెయిన్‌పై ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు.ఉక్రెయిన్ 2014 నుంచి కోల్పోయిన తన భూభాగం మొత్తం తిరిగి పొందగలదని తాను అభిప్రాయానికి వచ్చినట్టు పేర్కొన్నారు. ఈ యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసింది. ఈ యుద్ధం వల్ల దానికి భారీగా డబ్బు ఖర్చవుతోంది. పె ట్రోలియం విక్రయాలతో నిధుల సంపాదన కష్టంగా మారిందన్నారు. "సమయం, ఓపిక, ఐరోపా సమాఖ్య, ముఖ్యంగా నాటో మద్దతుతో ఉక్రెయిన్ తన భూభాగం తిరిగి పొందడం ఎందుకు సాధ్యం కాదు. అంతకు మించి కూడా పొందవచ్చునేమో ఎవరికి తెలుసు. పుతిన్, ర ష్యా భారీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. ఉక్రెయిన్ చేతలకు సమ యం ఆసన్నమైంది" అని ఆ పోస్టులో హెచ్చరించారు. ట్రంప్ పోస్టు భారీ మార్పునకు చిహ్నమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.

## మంచుకొండల్లో హింసాగ్ని

దీక్షకు పిలుపునిచ్చింది. ఈ విభాగం 15 మంది సెప్టెంబర్ 10 నుంచి నిరాహార దీక్ష సాగిస్తున్నారు. వీరిలో ఇద్దరి ఆరోగ్యం క్షీణించి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో సెప్టెంబర్ 23 న ఆస్పత్రికి తరలించారు. ఈనేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబి) యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది.రాష్ట్రహోదా కోసం పర్యావర ణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ కూడా గత రెం డు వారాలుగా నిరాహార దీ క్షచేస్తున్నారు. ఆందోళన లు హింసాత్మకంగా మారడంతో తన 15 రోజుల దీ క్ష విరమించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎ లాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇది జెన్‌జెడ్ విప్లవంగా అభివర్ణించారు. లద్దాఖ్ లోనూ, దేశంలోనూ అస్థిరత, అశాంతి తాము కో రుకోవడంలేదని తమ మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీడియో సందేశాన్ని ఎక్స్‌ఖాతాలో పంపించారుఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అందుకే కేంద్రం జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వలేదు : ఒమర్ అబ్దుల్లా శ్రీనగర్ : కేంద్రంలోని అధికార బీజేపీపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడు తూ జమ్ముకశ్మీర్‌లో బీజేపీ అధికారం కోల్పోయిందని, అం దుకే రాష్ట్ర హోదా ఇవ్వలేదని ఆరోపించారు. ఫలితాలు బీజేపీకి అనుకూలంగా ఉంటేనే రాష్ట్రహోదా ఇస్తామనుకోవడం కరెక్ట్‌కాదు.ఇది ప్రజలకు అన్యాయం చేయడమేనని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్క డి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. వారి డిమాండ్లపై కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగినా ఆశించిన ఫలితం రాలేదు. ఈ నేపథ్యం లోనే అక్టోబర్ 6న చర్చలకు రావాలని పిలుపు వచ్చింది.

## మన పవర్ తెలంగాణ సమాజానికి

## తెలుసు:కల్వకుంట్ల కవిత



పాత ఉద్యమకారులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానికి తెలుసని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్‌ఛార్జ్ అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు మాజీ ఎంపీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఆనాడు అందరం ఉద్యమంలో పని చేశామని రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్‌గా నిలిచామని అన్నారు. ఇప్పుడు మనందరి ముందు ఉన్న లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించుకోవడమేనని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, యువత, ఆడబిడ్డలు అందరూ బాగుండాలన్నారు.ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకీకరణ జరుగుతోందని, పాత శక్తులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానిక తెలుసని అన్నారు. పాండురంగా రెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసని, ఆయన మీద ఎన్నో కేసులు ఉన్నాయని, ఉద్యమంలో కూడా కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. నాటి ఉద్యమంలో తమ్ముడు సిరిపురం యాదయ్య చనిపోతే పాండురంగా రెడ్డి చాలా ఎమోషనల్ అయ్యారని గుర్తు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతిలో చేరడం సంతోషమని అన్నారు. ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారని, వారందరికీ ఓపెన్ హార్ట్‌గా వెల్కమ్ చెబుతున్నానని తెలిపారు.ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పని చేసేందుకు ముందుకు వస్తున్నారని స్పష్టం చేశారు. కళా కారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారని తెలిపారు. పేదల పక్షాన నిలవడమే జాగృతి ప్రధాన లక్ష్యమని, కుత్బుల్లాపూర్‌లో హైడ్రా నిరుపేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతేనని అన్నారు. జాగృతిలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని కవిత తెలిపారు.


## వచ్చే ఏడాది నుంచి

## ఇంటర్ లో కొత్త సిలబస్




రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో శుక్రవారం (సెప్టెంబర్ 26) పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం కావాలని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్ లో పిల్లల చదువు, హాజరు, ప్రవర్తనపై చర్చించాలని సూచించారు. తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు.నాణ్యమైన విద్య, డ్రాపౌట్స్ తగ్గించేందుకు ప్రతి నెలా ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.దసరా సెలవుల తర్వాత విద్యార్థుల హాజరుపై పూర్తిస్థాయిలో దృష్టి సాధించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరుతో విద్యార్థుల హాజరు క్రమంగా పెరుగుతుందని అన్నారు. తద్వారా విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలు పెరిగినట్లు వెల్లడించారు. గత విద్యా సంవత్సరం 83,635 ప్రవేశాలు నమోదు కాగా ఈ ఏడాది 91,853 ప్రవేశాలు నమోదయినట్లు కృష్ణ ఆదిత్య తెలిపారు.అక్టోబర్ నుంచి పాఠ్యపుస్తకాల ప్రక్రియ ప్రారంభం : వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమలు చేయాలని నిర్ణయించినట్లు కృష్ణ ఆదిత్య తెలిపారు.

## సమాచారం ఇవ్వాలి.. లేదంటే 25 వేలు జరిమానా




ఆర్.టి.ఐ చట్టం ప్రకారం దరఖాస్తు అందిన 30 రోజుల లోపు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని, అలా చేయని అధికారులపై చట్టపరమైన చర్యలతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తామని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా సిటిజన్ చార్ట్ ప్రదర్శించాలని అందులో అందించే సేవలు అధికారుల వివరాలు సమయం వంటివి స్పష్టంగా పొందపరచాలని ఆయన సూచించారు.

## నాగార్జునసాగర్ కి పోటెత్తిన వరద ఉధృతి..!



26 గేట్లు ఓపెన్...
8 గేట్లు ఐదు ఫీట్లు,18 గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు..
పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (ప్రస్తు స్థాయి: 586.50 అడుగులు)
డ్యాం పూర్తి సామర్థ్యం 312.04 టీఎంసీలు.
ప్రస్తుతం నిల్వ ఉన్న సామర్థ్యం 302.91 టీఎంసీలు...
కుడి కాలువ విడుదల 9019క్యూసెక్కులు...
ఎడమ కాలువ విడుదల2818 క్యూసెక్కులు...
మొత్తం విడుదల: 3,67,638క్యూసెక్కులు..
ఇన్‌ఫ్లో 3,67,638 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 3,67,638 క్యూసెక్కులు...
కొనసాగుతున్న జల విద్యుత్ ఉత్పత్తి...

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి....







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..దోమ మండలం కొండాయిపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ఈరోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి. మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా మరియు పరిగి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు..

### స్టోర్ (శ్రీ గురు రఘువేంద్ర ఎంటర్‌ప్రైజెస్ గ్యాలరీ)ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని ఎర్రగడపల్లి రోడ్డులో స్టోర్ (శ్రీ గురు రఘువేంద్ర ఎంటర్‌ప్రైజెస్ గ్యాలరీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు హాజరై స్టోర్‌ను స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు ఆరోగ్యపరంగా మంచినిది అందించేందుకు,నాణ్యమైన ఉత్పత్తులను అందించే విధంగా ఈ షాప్ సేవలను అందించనుంది అని తెలిపారు.నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు..

# ప్రతి చిన్న కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి : జిల్లా ఎస్పీ









సత్య మేవ జయతే-నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్: ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరిపి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశించారు.బుధవారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించి, డీఎస్పీతో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటారు.స్టేషన్ పరిసరాల శుభ్రత, రికార్డులు, సీజ్ చేసిన వాహనాలు, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎస్పీ మాట్లాడుతూనేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను క్రైమ్ హాట్ స్పాట్స్‌గా గుర్తించి నిఘా పెంచాలి అని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగే చోట్ల ర్యాంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి.సైబర్ నేరాల నియంత్రణకు విద్యాసంస్థలు, ఉద్యోగ స్థలాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.డయల్-100 కాల్స్‌కి బ్లూకోల్ట్స్, ప్యాట్రోల్ కార్లు తక్షణం స్పందించాలి.సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ, చేదనలో సహకారం పొందవచ్చు.స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని ఎస్పీ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై విద్య చరణ్ రెడ్డి, సీసీ విజయ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో గల్లంతై.. వ్యక్తి మృతి ...

### గజ ఈతగాళ్లతో మృతదేహాన్ని వెలికితీత.

### బషీరాబాద్ మండలంలో ఘటన...



.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం పరిధిలో చెరువులో గల్లంతై ఓ వ్యక్తి మృతి చెందాడు. గత ఈతగాళ్లను పిలిపించి మృతదేహాన్ని వెలికితీశారు. ఈ సంఘటన బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. బషీరాబాద్ ఎస్ఐ నూమన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా, లింగంపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్యాణప్ప(52) గత ఏండ్ల క్రితం బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామానికి వలస వచ్చాడు. భార్య, పిల్లలతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం గ్రామానిఇ చెందిన లింగంపల్లిలో ఓ వ్యక్తి అంత్యక్రియల కోసం వెళ్లి అదే రోజు సాయంత్రం గ్రామానికి చేరుకున్నాడు. సాయంత్రం మంతట్టి గ్రామ సమీపంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద పిన్ చెరువులోకి స్నానం చేసేందుకు వెళ్లాడు.

అప్పటికే శ్యాణప్ప మద్యం మత్తులో ఉన్నాడు. చెరువులో మునిగిన శ్యాణప్ప గల్లంతై బటయకు రాలేదు. ఈ విషయం తెలుసుకుని భార్య, కుటుంభీకులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలచింగా ఆచూకీ తెలియరాలేదు. బషీరాబద్ పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి కావడంతో గాలింపు సాధ్యపడలేదు. బుధవారం ఉదయం పోలీసులు గజ ఈతగాళ్లను రప్పించారు. చెరవులో గజ ఈతగాళ్ల ద్వారా గాలించగా మధ్యాహ్నం వేళ శ్యాణప్ప మృతదేహంను బయటకు తీశారు. మద్యం మత్తులో శ్యాణప్ప చెరువులో మునిగి మృతి చెందినట్లు మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళల అక్రమ అరెస్టులా..?

### అరెస్టు చేసిన అంగన్వాడీలను విడుదల చెయ్యాలి.

### ఎన్ని నిర్భంధాలు సృష్టించిన సెక్రటరియేట్ చేరుకుంటాం.


### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



ప్రీ ప్రైమరీ, పియం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని, విద్యా బోధనా బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకే ఇవ్వాలని, %ఖీ=ా% ను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని రిటైర్మెంట్ అయిన వాళ్ల సమస్యలు మినీ టీచర్స్ పెండింగ్ ఏరియర్స్ తదితర సమస్యలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 25 ఛలో సెక్రటరియేట్ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ యూనియన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. కానీ బుధవారం ముందస్తుగా కాంగ్రెస్ గొప్పగా చెప్పుకునే ఇందిరమ్మ రాజ్యంలో అంగన్వాడీ మహిళలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చెప్పించడం సిగ్గుచేట్టన్నారు. ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టులు చేసిన సెక్రటరియేట్ కచ్చితంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున్న పాల్గొని జయప్రదం చేయడం కాయమని తెలిపారు.

ఇప్పటికే నర్సాపూర్, తూప్రాన్, చిలిపచేడ్ మండలంలో అరెస్టులు ఐయారు.

## యాలాలలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు,పరిష్కరించాలి.. సిపిఎం,కేవీపీస్ .....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని బుధవారం తహసిల్దార్ వెంకటస్వామి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యు. బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.మాట్లాడుతూ..యాలాల మండలంలో వివిధ గ్రామాలలో గత రెండు నెలల నుండి ధరణి,భూభారతి పెండింగ్ లో భూ సమస్యలు గత 3 నెలల నుండి 350 ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని ఇప్పటివరకు భూ సమస్యల దృష్టి సారించకుండా యాలాల తహసిల్దార్,డిప్యూటి తహసిల్దార్ భూ సమస్య ల పై నిర్లక్ష్య%శీ% వహిస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాలాల మండలంలో బ్యాక్ లాంగ్ మోటేషన్,బ్యాక్ లాక్ విరసత్, కరెక్షన్,కళ్యాణలక్ష్మి,ఫ్యామిలీ మెంబర్,నివాస ధృవీకరణ పత్రం వివిధ సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా భూ సమస్యలు పరిష్కరించడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాలాల్ డిప్యూటీ తహసిల్దార్ సమయపాలన పాటించుకున్న పర్వాలేదు,కానీ కింది స్థాయి ఉద్యోగులు ఏమాత్రం ఆలస్యమైన యాలాల తహసిల్దారు ఉద్యోగులకు ఆబ్సెంట్ వేయడం జరుగుతోంది.పేరుకు మాత్రమే తహసీల్దార్ వెంకటస్వామి , డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్ అనుకుంటేనే ఫైలు ముందుకు సాగుతుంది.యాలాల తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గారికి సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉంటున్నాయి.మండలంలోని వివిధ గ్రామాలలో గిర్దావార్ గ్రామానికి వెళ్లి పంచనామ చేసినప్పటికి డిప్పుటి తహసిల్దార్ మళ్లీ ఫైల్ తీసుకొని పంచనామ చేసుకోవడంజరుగుతుంది.ఈ రకంగా యాలాల మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ,సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు యాలాల తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేయాలని చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎల్.రాములు,ఎస్ శ్రీనివాస్,పల్లె శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# కొత్రేపల్లి గ్రామానికి చెందిన దొడ్ల నర్సింలు కు సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కును అందించిన వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ అర్ధ సుధాకర్ రెడ్డి



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ లోని కొత్రేపల్లి గ్రామానికి చెందిన దొడ్ల నర్సింలుకు నిమ్స్ హాస్పిటల్లో శస్త్ర చికిత్స కొరకు (2,00,000)రెండు లక్షల రూపాయల %ూాజ% చెక్కునీ అందించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు

# ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేషనల్ హైవే 163 హైవే విస్తరణ సాధన సమితి సభ్యులు.....







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....నేషనల్ హైవే 163 హైవే విస్తరణలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రహదారి నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులు తొలగించబడ్డాయి.ఈ సందర్భంగా నేషనల్ హైవే 163 హైవే విస్తరణ సాధన సమితి సభ్యులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే గారి నివాసంలో పరిగి ఎమ్మెల్యే %ఴ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ%ో% ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చొరవ,కృషి వల్లే రహదారి నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి అని తెలిపారు. ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, 163 హైవే విస్తరణపై విస్తృతంగా చర్చించారు..

# బ్రతికుండగానే చనిపోయిందంటూ వార్తా కథనం

## బాధిత మహిళా కుటుంబ సభ్యుల్లో గందరగోళం

సత్యమేవ జయతే/హత్నూర: ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రతికుండగానే చనిపోయందంటూ ఓ వార్తా పత్రికలో ప్రచురితమైన వార్తా కథనం తీవ్ర గందరగోళానికి దారి తీసింది.హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన అయేషా బేగం స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉంటూ గ్రూపు లీడర్ గా పనిచేస్తుంది.అయితే గ్రూపు సభ్యులందరూ సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించి బ్యాంకులో కొంత రుణం తీసుకున్నారు.గత కొన్ని నెలలుగా అయేషా బేగం నెల నెలా బ్యాంకుకు చెల్లించే రుణం చెల్లించక పోగా మిగతా సభ్యులు చెల్లించిన రుణం సైతం బ్యాంకులో జమ చేయడం లేదంటూ తోటి గ్రూపు సభ్యులు బాధిత మహిళా సభ్యురాలు ఇంటికి వెళ్ళి నిలదీశారు.బ్యాంకులో జమ చేయాల్సిన రుణం ఎందుకు చెల్లించలేదని అయేషాను గట్టిగా వారించారు.ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన అయేషా గడ్డిమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగానే చనిపోయిందంటూ ఓ వార్తా పత్రికలో ప్రచురితం కావడంతో బాధిత కుటుంబ సభ్యులు ఒక్కసారిగా హతాషులయ్యారు.తప్పుగా ప్రచురితమైన వార్తా కథనంపై బాధిత కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామనే ప్రచారం గ్రామంలో చక్కర్లు కొడుతోంది.

**నిజాలు తెలుసుకోకుండా వార్తలు వ్రాయడం సరైంది కాదు ఎస్ఐ**

ఈ విషయమై ఎస్ ఐ శ్రీధర్ రెడ్డిని వివరణ కోరగా ఇలా స్పందించారు.ఏదైనా ఒక విషయాన్ని పూర్తి స్థాయి సమాచారం లేకుండా అసత్యపు ప్రచారం చేయడం సరైంది కాదు. బ్రతికుండగానే ఓ మహిళ చినిపోయిందంటూ వార్తా పత్రికలో ప్రచురించడం చట్ట విరుద్ధం.

# ఇంటింటా పరిశుభ్రత పాటించాలి.

**స్వచ్ఛతలో అందరు భాగస్వాములు కావాలి.**


**తాండూరు మున్సిపల్ కమీషనర్ యాదగిరి..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూరు, : అందరు ఇంటింటా పరిశుభ్రతను పాటించాలని తాండూరు మున్సిపల్ కమీషనర్ యాదగిరి అన్నారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1, 24వ వార్డులలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా కమీషనర్ యాదగిరి సమక్షంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటింటా పరిశుభ్రతను పాటించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. స్వచ్ఛతలో అందరు భాగస్వాములై పట్టణాన్ని ఆదర్శంగా నిలపాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పారిశుద్ధ్య పనులను బాధ్యతగా నిర్వహించే మున్సిపల్ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలప్ప, మున్సిపల్ డీఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటరీ ఇనుస్పెక్టర్లు ఉమేష్, వెంకటయ్య, ఈఈ ప్రవీణ్ గౌడ్, టీఎంసీ రాజేంద్రప్రసాద్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతి మృతి పట్ల సమగ్రమైన విచారణ జరిపించి నిందితులు మహేందర్ రెడ్డి మహిళా కమిషన్ ను ఆశ్రయించిన స్వాతి కుటుంబ సభ్యులు..

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జీ అనసూయ కార్యదర్శి వై గీతా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడెం కు చెందిన స్వాతి హత్య సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం కేసు ఉద్దేశపూర్వకంగా నీరు కారుస్తున్నారనేది అర్థమవుతుంది స్వాతి మహేందర్ రెడ్డి పెళ్లి చేసుకున్నప్పటి నుండి జరిగిన పరిణామ క్రమం అంతా కూడా కులదూరంకార చర్యగా కనిపిస్తుంది పెళ్లయినప్పటి నుండి తప్పకుండా అమ్మాయిని మానసికంగా శారీరకంగా మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు వేధిస్తూ వివిధ కారణాలతో ఉద్దేశపూర్వకంగా అమ్మాయి గర్భవతిగా ఉన్నప్పుడు భ్రూన హత్యకు పాల్పడ్డారు మరల స్వాతి గర్భవతి కావడంతో సమయం గడిచిపోయి అబార్షన్ చేయడం కుదరకపోవడంతో ఆమెను ఎలాగైనా అంతమందించాలని కుటుంబ సభ్యులు అంతా కలిసి ప్లాన్ వేసుకుని మహేందర్ రెడ్డి ఒక్కడే నిందితుడుగా ఉండే రకంగా చిత్రీకరించి కుటుంబ సభ్యులందరి అండదండలతో వాళ్ల ప్రోత్సవంతో




మహేందర్ రెడ్డి ద్వారా స్వాతిని చంపి చేయడం జరిగింది. ఇప్పటివరకు స్వాతి హత్య కు గురై నెల రోజులు గడుస్తున్నా తన శరీర భాగాలు గుర్తించలేదు. ఈ హత్యకు కారకులైనటువంటి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులందరికీ పైన కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. మహిళా కమిషన్ ను కలిసిన దాంట్లో స్వాతి తండ్రి బి రాములు, బందేయ , రామచంద్ర, శివకుమార్. ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాగేందర్ గౌడ్ వినతిపత్రం సమర్పణ

**నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ విడుదల %-%**

**పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై డిమాండ్**

సత్యమేవ జయతే/వికారాబాద్ జిల్లా, బుధవారం:పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాగేందర్ గౌడ్ గారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందులో నిరుద్యోగ యువతకు భృతి అందించడంతో పాటు, వారికి ఉద్యోగావకాశాలు కల్పించేలా ప్రత్యేక జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాపాడే దిశగా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రం అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాగేందర్ గౌడ్ గారు, “ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని పట్టభద్రుల సమస్యలను నేను ఎల్లప్పుడూ ప్రాధాన్యంగా తీసుకుంటాను. నిరుద్యోగ యువత ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటాను” అని స్పష్టం చేశారు. అలాగే, “ప్రతి పట్టభద్రుడికి గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, పట్టభద్రుల సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు దారితీయవచ్చు” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు, కమిటీ సభ్యులు, అనేక మంది పట్టభద్రులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, “పట్టభద్రుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కాని సమస్యలుగానే





ఉన్నాయి. వీటిని తక్షణమే పరిష్కరించాలి, లేకుంటే సమాజంలో అసంతృప్తి పెరుగుతుంది” అని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన ఈ కార్యక్రమం పట్టభద్రుల సమస్యలపై చర్చనీయాంశంగా మారి, భవిష్యత్తులో పెద్ద రాజకీయ దిశగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తునికి దేవులతాండ టెంపుల్ కు బెల్ బహుమతిగా ఇచ్చిన రాయిలాపూర్. మాధవి సంతోష్ కుమార్

సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి కౌడిపల్లి మండల పరిధిలోని తునికి “దేవుల తాండాకు” హిందూ టెంపుల్ బెల్ ను ప్రధానం చేసిన రాయిలాపూర్ గ్రామానికి చెందిన తమ్మలి మాధవి%ఴ%సంతోష్ కుమార్ గార్లు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవద్గీత శ్లోకాలను వింటూ ఆచరించాలని కోరారు.. ఈ యొక్క కార్యక్రమంలో తాండకు చెందిన అమ్మవారి మాలలో ఉన్నటువంటి స్వాములు మరియు కుర్మ ఏసు, వడ్ల రాజు, మన నరసింహులు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు



**పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గారిని**

**కలిసిన ఆర్ ఆర్ ఆర్ రోడ్డు బాధితులు......**

**ఉన్న భూమి పోతే, మేము ఎలా బతకాలి : బాధితులు**

**8 గ్రామాల్లో 365 ఎకరాల భూమి కోల్పోతున్న రైతులు...**





పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గారితో ఆవేదన వ్యక్తం చేస్తున్న ట్రైబ్యునల్ భూమి కోల్పోతున్న రైతులు....సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ని కలిసి వారి కి జరుగుతున్న అన్యాయం పై తెలిపారు.రేడియల్ రింగ్ రోడ్డు మాకు వద్దు అని, అన్యాయంగా మా భూములు పోతున్నాయి అని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారిని కలిసిన ఆర్ ఆర్ ఆర్ రోడ్డు బాధితులు, తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులతో మాట్లాడి, భూములు ప్రభుత్వం ఆక్రమించుకోకుండా చూడాలని తేలిపారు...

## నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు




సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లు మంజూరు చేసినట్లు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి. ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"నర్సాపూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ నిధులు రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధి లైట్లు మరియు మౌలిక వసతుల మెరుగుదలకు వినియోగించబడతాయి" అని తెలిపారు.

అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, జిల్లా మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి గారికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఇంకా ఆయన పేర్కొంటూ %-%"తర్వలోనే %ఖఖీ×ణజ% ద్వారా మరో రూ.30 కోట్లు నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కోసం రానున్నాయి. ఈ నిధులు చేరిన తర్వాత నర్సాపూర్ పట్టణానికి ఒక కొత్త రూపురేఖలు వస్తాయి" అని అన్నారు.

## 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కు పట్టుబడ్డ వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్.



సత్యమేవ జయతే మోమిన్ పెట్: 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ వ్యవసాయ అధికారి అధికారి భూపతి జయ శంకర్ .సంఘటన సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాప్ అనుమతులకు లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. ప్రస్తుతం 50 వేలు ఫర్టిలైజర్ షాప్ యజమాని ముందుగా ఇచ్చి తర్వాత 50,000 ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు 50,000 ఇస్తుండగా ఏసీబీ అధికారులు వ్యవసాయాధికారి భూపతి జయశంకర్ ను పట్టుకున్నారు. అధికారులు పట్టుకొని సోదాలు నిర్వహించారు.

# బంటారం తహసీల్దార్ ఆఫీస్ ముందు దళిత రైతులతో సిపిఎం ఆధ్వర్యం లో ధర్నా. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహి పాల్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : బంటారం మండలంలోని బోపునరం గ్రామంలోనీ సర్వే నంబర్ 69లో గల ప్రభుత్వ భూమూలలో మైనింగ్, బీడు భూములకు రైతు బందు ఆపాలి. భూస్వాముల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి. దళితుల భూమీ కబ్జా చేసి,అక్రమ పట్టాలు రద్దు చెయ్యాలి అక్రమ పట్టచేసుకొని నవాజ్ రెడ్డి బక్కరెడ్డి మాణిక్ రెడ్డి లు 3ఏండ్లుగా ఇబ్బందులు పెడుతున్న గ్రామ పెత్తందారులపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.సిపిఎం డిమాండ్ వికారాబాద్ జిల్లా బంటార%శీ% మండల ఆఫీస్ ముందు ధర్నా చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ బోపునరం గ్రామంలో సర్వే నంబర్ 69లో గల 187 ఎకరాల భూమిలో పేదలకు పట్టాలు ఇచ్చారు. గత 60 ఏండ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం 1958లో ప్రభుత్వం భూపంపిణీ చేశారు. అప్పటినుండి దళితులు, ఇతరులు సాగులో ఉండి పంటలు పండించుకుంటున్నారు. దళిత కులానికి చెందిన ఎన్ .బాలప్ప కు కూడా 5ఎకరాలు ప్రభుత్వ భూమి పంపిణీ చేసినారు. అప్పటినుండి దళితులు సాగులో ఉన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులు దళితుల భూమి 2ఎకరాలు అక్రమంగా పట్టా చేసుకొని, పైగా నవాజ్ రెడ్డి బక్కరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రెడ్డి వాళ్ళ కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రదీప్ రెడ్డిలు పక్కా పొలాల వద్ద ఒంటరిగా ఉన్న దళిత మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ దళితులపై దాడులకు పాల్పడుతూ ఇబ్బందులు పెడుతున్నరూ. వీళ్ళపై చర్యలు తీసుకోవాలనీ పిర్యాదులు చేసిన పోలీస్ అధికారులు చర్యలు తీసుకోలేదు. దళితులకు కేటాయించిన భూములలోకి గ్రామ పెత్తందారులు అక్రమంగా ప్రవేశించి దొంగ పట్టాలు చేసుకుని ఖాళీ గా ఉన్న భూములకు రైతుబంధు, బ్యాంకు లోన్లు తీసుకుంటున్నరూ, వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని తిరిగి దళితుల భూమి దళితులకు ఇవ్వాలని, అనేకసార్లు బంటారం మండల అధికారులకు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయలేదు. అందుకే నేడు రైతుల ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్న, దళితుల సమస్య ఎక్కడ వేసిన గోంగడి అక్కడే ఉంది. ఇప్పుడు ఉన్న మండల అధికారులు, జిల్లా కలెక్టర్ బోపునరం సర్వే నంబర్ 69లో గల దళితుల భూములను, మైనింగ్ భూములను సందర్శించి దళితుల భూములు దళితులకు ఇవ్వాలి. మిగులు ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లేనిచో మండల, జిల్లా కార్యాలయం ముందు రైతులతో రైతు సంఘం , సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు బాలప్ప కుటుంబ సభ్యులు పెంటప్ప ఆనందం విజయ్ కుమార్ ప్రవీణ్ కుమార్ అశోక్ కుమార్ అజయ్ నర్సింలు సత్యాయా రాములు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ నర్సింలు లక్ష్మయ్య శ్రీనివాస్ ప్రవీణ్ అరుణ కృష్ణ పాల్గొన్నారు..

# పెంపుడు కుక్క గోరు కుచ్చుకొని రెబిస్ సోకి మృతి చెందిన యువకుడు






సత్య మేవ జయతే. -తెలంగాణవీధి కుక్కను తెచ్చుకొని పెంచే క్రమంలో తండ్రిని కరిచి, యువకుడిని గోరుతో రక్కిన కుక్క. గోరే కదా అని నిర్లక్ష్యం వహించిన యువకుడుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్లబయ్యారం గ్రామంలో తన పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవడంతో రేబిస్ సోకి మృతి చెందిన ముత్తబోయిన సందీప్(25) అనే యువకుడురెండు నెలల క్రితం వీధిలో కనిపించిందని ఇంటికి తెచ్చి పెంచే క్రమంలో, తన తండ్రిని కరిచి తనను గోరుతో గీరిన కుక్కపిల్లతండ్రికి వైద్యం చేయించి, తనకు గోరు మాత్రమే గుచ్చుకుందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన సందీప్
ఇటీవల రేబిస్ లక్షణాలు కనిపించడంతో ఆసుపత్రికి తరలించినా, ఆలస్యం అవ్వడంతో వ్యాధి ముదిరి మృతి చెందిన యువకుడు

# గత 4 నెలల నుండి పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలి




సత్య మేవ జయతే- నారాయణ ఖేడ్జీతాలు లేక పండగ పూట కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలి 4 నెలల నుండి పెండింగ్లో ఉన్న
జీతాలు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు తొలగించాలనిదసరా పండగ వచ్చిన నాలుగు నెలల నుండి జిపి కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని డి ఎల్ పి ఓ నారాయణఖేడ్ కార్యాలయం వద్ద నిరసన చేసి జూనియర్ అసిస్టెంట్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది
ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ 'నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని గ్రామ పంచాయతీ కార్మికులకు గత 4నుండి5 నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం దసరా పండగ ఉన్నందున ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లిస్తాదేమో అని ఎదురు చూశారు కానీ ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడంతో తెలంగాణలో పెద్ద పండుగ దసరా పండగ ఎలా జరుపుకోవాలి అని ఇబ్బందులు పడుతున్నారు దీంతో పండగ సమయంలో అప్పు అడుగుదామంటే పంటలు నష్టపోవడంతో ఎవరు అప్పు ఇచ్చే పరిస్థితి లేదు కావున తమ కుటుంబ సభ్యులకు బట్టలు పండగ సామాన్లు కొనుగోలు చేయడానికి కూడా డబ్బులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇస్తే సరిపోతదా? వాళ్లే పండగల చేసుకోవాలా మేము పండుగలు చేసుకోవద్ద మనుషులం కాదా ఎందుకు ఇన్ని నెలలు జీతాలు ఇవ్వకుండా ఆపుతున్నారు మా కుటుంబాలు ఎలా గడవాలి మా బాధను అర్థం చేసుకొని దసరా పండగ కోసం జీతాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీతాలు చెల్లించే విధంగా చూడాలని అన్నారు ఈ వారంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని జిపి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించకపోతే సమ్మె చేయడానికి సిద్ధమవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు బాలప్ప తుకారం లాలయ్య నర్సింలు తదితరులు ఉన్నారు

# మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యకు ఘన స్వాగతం

సత్యమేవ జయతే - కట్టంగూర్కట్టంగూర్ : హైదరాబాద్ నుండి సూర్యాపేటలో జరగనున్న మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళు_న్న సందర్భంగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య గారికి కట్టంగూర్లో బుధవారం ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాల మహానాడు నాయకులు శాలువాలతో సన్మానించి తమ ఆత్మీయతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ %-%"మండల స్థాయిలో మాల మహానాడును బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించాలి. మాలల సమస్యల పరిష్కారానికి



ఎల్లప్పుడూ నా వంతు సహకారం అందిస్తాను" అని హామీ ఇచ్చారు. స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నవారిలో జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నాగమణి, ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక, జిల్లా కార్యదర్శి బూరుగు శ్రీలత, నియోజకవర్గ అధ్యక్షులు ముడుసు భిక్షపతి, మండల అధ్యక్షులు గండమల్ల అంతయ్య, రేకల బిక్షం, నాయకులు బొల్లెద్దు నర్సింహ్మా, బొల్లెద్దు లక్ష్మీనారాయణ, గోగు మహేష్, గండమల్ల కిరణ్, ఏకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 25 సెప్టెంబర్ 2025

## గుడిసె లేని ఊరే ప్రజా పాలన లక్ష్యం - పరిగి ఎమ్మెల్యే

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.




. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.లి పరిగి మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు అధికారులు,స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,పరిగి ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో పరిగి నియోజకవర్గంలోనే కాదు వికారాబాద్ జిల్లా లో ఎక్కడ కూడా ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని,మరి కొన్ని రోజుల్లోనే వెంటనే 3500 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు,ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి 2 లక్షల రూపాయల రుణం ఇస్తున్నట్టు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు.


## ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ స్నేహ శబరీష్



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ములుగు రోడ్డులోని ఐటీఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్‌టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డులోని ఐటీఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు.

భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్‌రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీకి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తిచేయాలని, అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ జి.సక్రు, సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్లు : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం జీఓ ఆర్టీ నెంబర్ 545, ఎం.ఏ విభాగం ద్వారా రూ.15 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత వారం రోజుల క్రితం ప్రిన్సిపల్ సెక్రటరీతో నిధుల విడుదలపై మాట్లాడడం జరిగిందని వెల్లడించారు.

నర్సాపూర్ మాజీ కౌన్సిలర్లు తన వద్దకు వచ్చి పంపించిన ప్రపోజల్స్ అలాగే ఉన్నాయని చెప్పడంతో ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడడం జరిగిందని గుర్తుచేశారు. వారం రోజులలోగా నిధులను మంజూరు చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇవ్వడం జరిగిందని, ఆ మేరకు నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.

నర్సాపూర్ మున్సిపాలిటీలోని 15 వార్డులలో ఉన్న సమస్యలను ఈ నిధులతో రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధి లైట్లు, మౌలిక వసతుల మెరుగుదలకు వినియోగించబడతాయని అన్నారు.

# అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో ప్రమాదం - గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి : సిఐటియు

సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : సదాశివపేట మండలం సిద్ధాపూర్‌లో గల అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలో కెమికల్ లీక్ అవడంతో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో శివారెడ్డి, శ్రీనివాస్, దివాకర్, సింహాచలం ఉన్నారు. వీరిలో ముగ్గురికి ముఖం, చేతులు, కాళ్లు సహా శరీరంలోని పలు భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ ఘటనపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్, సిఐటియు నాయకులు వంశీలు బాలాజీ హాస్పిటల్‌కు వెళ్లి గాయపడిన కార్మికులను పరామర్శించారు. బాధితులను పరిశీలించిన డాక్టర్ శ్రీధర్ వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వెంటనే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ %–

%"యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగింది. కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తుంటే వారి భద్రతపై



పరిశ్రమ యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. గాయపడిన కార్మికులకు వెంటనే కార్పొరేట్ వైద్యం అందించాలి. అలాగే బాధ్యత వహించాల్సిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

అలాగే, తగిన చర్యలు తీసుకోకపోతే పరిశ్రమ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రామగుండం ఎన్‌టీపీసీలో రసవత్తరంగా ఉద్యోగుల ఎన్నికలు

**- బీఎంఎస్ వర్సెస్ ఐఎన్‌టీయూసీ పోటాపోటీ.. నామమాత్రంగానే సీఐటీయూ పోటీ**

**- ముగిసిన ప్రచారం రేపే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు.. ఏర్పాట్లు పూర్తి చేసిన యజమాన్యం**



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : రామగుండం ఎన్టీపీసీలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఎన్‌టీపీసీలో పర్మనెంట్ ఉద్యోగుల ఎన్నికలు రసవత్తరంగా మారాయి. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా గత 15 రోజులుగా ప్రచారం నిర్వహించిన కార్మిక సంఘాలు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారాన్ని ముగించాయి. బుధవారం ఎలాంటి ప్రచారం లేనప్పటికీ ఓటర్లను ఆకర్షించడానికి ప్రలోభాలు మొదలయ్యాయి. 25న ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతుండడం ఆసక్తి కలిగిస్తుంది. రామగుండం ఎన్‌టీపీసీలో ఉద్యోగిగా పనిచేసి గతంలో బీఎంఎస్‌కు నాయకత్వం వహించిన వడ్డేపల్లి రామచందర్ ప్రస్తుతం కీలకమైన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా క్యాబినెట్ హోదాలో కొనసాగుతుండడంతో అతని అనుచరులు బీఎంఎస్ ను ఎన్‌టీపీసీలో గెలిపించి అతనికి గిఫ్ట్ గా ఇవ్వాలని తీవ్రంగా కష్టపడుతున్నారు.

ఇప్పటికే రెండు పర్యాయాలు ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు ఎన్ బీ సీ మెంబర్ బాబర్ సలీం పాషా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎన్‌టీపీసీ ఉద్యోగులకు 2027 లో వేతన సవరణ ఉండడం అందులో మెరుగైన వేతనాలను ఇప్పిస్తామని ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్ లు, కార్మికులకు వాగ్దానం చేస్తున్నాయి. కార్మికులకు ఇప్పటికే పీఆర్పీని తామే ఇప్పించామని రెండు సంఘాలు చెబుతూ ప్రచారం నిర్వహిస్తున్నాయి. పీఆర్‌పీ ద్వారా ప్రతీ కార్మికుడికి అధికారులతో సమానంగా కార్మికులకు 4 లక్షలకు పైగా లబ్ధి చేకూరే విధంగా తాము కృషి చేశామని బీఎంఎస్, ఐఎన్‌టీయూసీలు ఎవరికి వారుగా ప్రచారం చేసుకుంటున్నారు.

వాస్తవానికి పీఆర్‌సీని, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూలు వ్యతిరేకించాయని బీఎంఎస్ గట్టిగా వాదిస్తుండగా ఐఎన్‌టీయూసీ మాత్రం తమ కృషి వల్లనే పీఆర్పీ అమలైందని పేర్కొంటున్నారు. రామగుండం ఎన్‌టీపీసీలో సెప్టెంబర్ 2022 లో జరిగిన ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన ఐఎన్టియూసీ వేటిని అమలు చేయలేదని బీఎంఎస్ ప్రచారం చేస్తూ కరపత్రాలను విడుదల చేసింది. వరుసగా ఆరు సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐఎన్టియూసీ నాయకుడు బాబర్ సలీం పాషా మరోసారి కార్మికులను మోసం చేసి గెలిచేందుకు ప్రయత్నిస్తున్నాడని బీఎంఎస్ ఆరోపిస్తూ ప్రచారం చేసింది.

ఇదిలా ఉంటే ఐఎన్టీయూసీ మాత్రం మరోసారి గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. ఎన్నికల్లో ప్రధానంగా 2027లో జరిగే వేతన సవరణ ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్లు ఇతర అంశాలపైనే దృష్టి సారిస్తూ ప్రచారం సాగింది. మొత్తం 220 ఓట్లు ఉన్నా రామగుండం ఎన్‌టీపీసీలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతి ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని యజమాన్యం నిర్ణయించింది. దీంతో అదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో సీఐటీయూ పోటీలో ఉన్నప్పటికీ వారికి పెద్దగా క్యాడర్ లేకపోవడం నామమాత్రంగానే సీఐటీయూ పోటీపడే అవకాశాలు కనిపిస్తుంది.

# గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి..

**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు**

**- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**

**- పెండింగ్ వేతనాలు గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేయాలి**




సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు పరిచి పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బుధవారం తెలంగాణా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 4వ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగింది.

ఈమహాసభ హాజరైన యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముత్యంరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు . అంతకు ముందు వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న కమాన్ వద్ద సీఐటీయూ జండా ఆవిష్కరించిన అనంతరం మార్కెట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పంచాయతీ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు .అనంతరం జరిగిన సభలో ముత్యంరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని,మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని,గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 సమరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు . అధికారంలోకి రాకముందు పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.18 వేలు వేతనం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి దానిని అమలు చేయడంలో విఫలమైనట్లు ఆయన విమర్శించారు.

ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వేతనాన్ని పెంచి సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని,ప్రమాదాలకు ఒరేయ్ మరణించిన కార్మికులకు రూ. 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని ముత్యంరావు డిమాండ్ చేశారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా,జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, కే అశోక్, కమిటీ సభ్యులు గంగాధర్,రవి కుమార్,వేల్పుల భాస్కర్,రెడ్డిమల్ల నాగేశ్వర్,దేవేందర్,పైడిపల్లి నాగయ్య,రామచందర్,శంకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం'

సత్యమేవ జయతే - ఇల్లెందు ఇల్లెందు : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోమారు దగా చేసిందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి.మధు అన్నారు. బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, జేఏసీ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జి.మధు, యాకుబ్ షావలి, రామ్ సింగ్ మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ విషయంలో మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని, సింగరేణి లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, మల్లెల వెంకటేశ్వర్లు, పాయ వెంకన్న, రఘు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే



## అరవింద్‌కుమార్ విచారణకు ఓకే



హైదరాబాద్: రాష్ట్రంలో సంచలమైన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలకం గా వ్యవహరించిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలపై ప్రాసిక్యూషన్ అనుమతికి విజిలెన్స్ కమిషన్ సిఫారసు చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ అనుమతించాలని ఇప్పటికే ఏసిబి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈనివేదికపై విచారణ జరిపిన విజిలెన్స్ కమిషన్ ఇద్దరు అధికారులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ విచారణకు గవర్నర్ అనుమతి కోరింది. ఈ విషయంపై గవర్నర్ ఇంకా ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించారు. ఈ రేసు నిర్వహణలో విదేశీ సంస్థలకు నిబంధనలకు విరుద్దంగా సొమ్ము చెల్లించారని దీంతో ప్రభుత్వానికి రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లందంటూ ఏసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటికే కెటిఆర్, పలువురు ఉన్నతాధికారులపై నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఉన్నాయి. కాగా, గవర్నర్ నుంచి అనుమతి వచ్చిన వెంటనే చార్జిషీట్ దాఖలు చేసేందుకు ఏసిబి అధికారులు సిద్దమవుతున్నారు. క్విడ్ ప్రోకో విధానంలో బిఆర్ఎస్ రూ. 44 కోట్ల ఎలక్టోరల్ బాండ్స్, హెచ్ఎండిఏ నిధుల దుర్వినియోగం, ఈ కార్ రేసింగ్ నిర్వహణ ఖర్చు రూ. 600 కోట్లకు సంబంధించి పూర్తి ఆధారాలతో ఏసిబి ఛార్జ్‌షీట్ సిద్దం చేస్తొన్నట్లు సమాచారం.

## రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం దేశంలో వైద్య విద్య విస్తరణ, లక్షలాది మంది రైల్వే ఉద్యోగుల బోనస్‌కు సంబంధించి కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలోని 10.9 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు ఉత్పాదక అనుసంధాన పద్ధతిన 78 రోజుల బోనస్‌ను ప్రకటించింది. దసరా దివాళి నేపథ్యంలో రైల్వే ఉద్యోగులకు ఈ మేరకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఇక దేశంలో వైద్య విద్య సామర్థం మరింత విస్తరించుకునేలా ఇప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడికల్ కాలేజీల అప్‌గ్రేడ్ ద్వారా 5000 వరకూ మెడికల్ పిజి సీట్లు పెరుగుతాయి. దేశంలో మెడికల్ పిజి యుజి సీట్ల పెంపుదల పథకం ఫేజ్ 3లో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని వివరాలను ఆ తరువాత కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. విస్తారిత పథకంతో దేశంలో ఇక మొత్తం మీద కొత్తగా 5వేల పిజి సీట్లకు ఆమోదం తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం (సిఎస్ఎస్) పరిధిలో 202829 నాటికి వరకూ ఎంబిబిఎస్ సీట్లు పెంచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇక ప్రతి సీటుకు ఇప్పుడున్న వ్యయ పరిమితిని రూ 1.50 కోటిగా ఖరారు చేశారు.దేశంలో వైద్య విద్య విస్తరణ కార్యక్రమం దశల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకుంటూ సాగుతుంది. ఇప్పుడు తీసుకున్న నిర్ణయంతో స్పెషాల్టీ, సూపర్ స్పెషాల్టీల వైద్య విద్యకు మరింత అవకాశం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో అదనపు పిజి సీట్లను , నూతన స్పెషాల్టీ వైద్యకోర్సులను నెలకొల్పడం జరుగుతుందని మంత్రి వివరించారు. పిజి , ఎంబిబిఎస్ మెడికల్ సీట్ల పెంపుదలకు సంబంధించిన నిర్ణయాన్ని సమగ్ర రీతిలో అమలుపర్చేందుకు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ మార్గదర్శకాలు వెలువరిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో దుర్గాపూజా, విజయదశమి సెలవుకు ముందు ప్రతి ఏటా అర్హులైన రైల్వే ఉద్యోగులకు ఇచ్చే ఉత్పాదక సబంధిత బోనస్ (పిఎల్‌బి)కి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని రైల్వేల మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మొత్తం 10,91,146 మంది రైల్వే ఉద్యోగులకు వారి గణనీయ పనితీరు ప్రాతిపదికన బోనస్ ఉంటుంది. దీనిని 78 రోజుల వేతనం లెక్కన చెల్లించడం జరుగుతుంది. దీని మొత్తం రూ 1,886 కోట్లు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. బోనస్ రైల్వేలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు వర్తిస్తుంది. మొత్తం మీద ఉద్యోగులకు చెల్లించే బోనస్ గరిష్టంగా రూ 17,951 వరకూ ఉంటుంది.రైల్వేలోని పలు కేటగిరిల సిబ్బంది ట్రాక్ మెయింటేనర్స్, లోకో పైలట్లు, గార్డు, స్టేషన్ మాస్టర్స్, సూపర్‌వైజర్లు, టెక్నిషియన్స్, హెల్పర్స్, పాయింట్స్‌మెన్ , మినిస్టిరియల్ స్టాఫ్,ఇతర గ్రూప్ సి స్టాఫ్‌నకు అంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి బోనస్ వర్తిస్తుంది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుందని అధికార వర్గాలు తెలిపాయి. రికార్డు స్థాయిలో రైల్వేలో 1,614.90 మిలియన్ టన్నుల సరుకుల లోడ్ జరిగింది. దాదాపుగా 7.3 బిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిందని అధికారిక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి మండలి సమావేశంలో బీహార్‌కు సంబంధించి రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భక్తియార్‌పూర్ రాజ్‌గిర్ తిలైయా సింగిల్ లైన్ డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 104 కిలోమీటర్ల దూరపు ఈ పనులకు రూ 2192 కోట్ల వ్యయ అంచనాలు వేశారు. బీహార్‌లో ఈ ఏడాది చివరిలో ఎప్పుడైనా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. బీహార్‌లో అత్యంత చారిత్రక కట్టడాలు రాజ్‌గిర్ శాంతిస్థూపం, నలందా, పవాపురి వంటి చోట్లకు రైల్వే లైన్ డబ్లింగ్ వల్ల యాత్రికుల సంఖ్య పెరుగుతుందని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇక బీహార్‌కు సంబంధించే నాలుగులైన్ల సాహెబ్‌గంజ్ అరెరాజ్ బెటాయ్ సెక్షన్‌లో ఎన్‌హెచ్ 139 డబ్లుపై దాదాపు 79 కిలోమీటర్ల రాదారి నిర్మాణానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ రహదారి నిర్మాణ వ్యయం రూ 3822.31 కోట్లుగా అంచనావేశారు. ఈ రాదారితో పాట్నాకు రాష్ట్రంలోని పలు మారుమూల ప్రాంతాల నుంచి సరైన రోడ్డు సౌకర్యం ఏర్పడుతుంది.

# అక్రమ సంపాదనకు అలవాటు పడిన కేటుగాళ్లు

**- నిజామాబాద్ కేంద్రంగా అక్రమ పెట్టుబడుల దందా**

**- దేశవ్యాప్తంగా 125 మందికి టోకరా వేసిన గనులు**

**- క్రిప్టో కరెన్సీ పేరుతో రూ.8.5 కోట్లు కాజేసిన వైనం**

**- ఆరు నెలలుగా పరారీలో ఉన్న నిందితులను పట్టుకున్న సీసీఎస్ పోలీసులు**



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : అక్రమ సంపాదనకు అలవాటు పడిన ఇద్దరు స్నేహితులు అమాయకులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి కోట్ల రూపాయలు దండుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా లో చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు అక్రమ సంపాదనకు అలవాటు పడి ప్రజలకు అధిక లాభాల ఆశ చూపించి వారి వద్ద నుండి పెట్టుబడుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేశారు. తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే మీ డబ్బు రెట్టింపు అవుతుందని, అంతేకాకుండా తాము పెట్టే కంపెనీలో మిమ్మల్ని షేర్ హోల్డర్లుగా పెట్టుకుంటామని నమ్మబలికారు.

వారి మాటలను నమ్మిన వ్యక్తులు తమ డబ్బులను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన కంపెనీలో పెట్టుబడులుగా పెట్టారు. గత మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ తతంగం చివరకు పలువురు బాధితులు మోసపోయినట్లు తెలియడంతో పోలీసులను ఆశ్రయించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అస్మి కాలనీకి చెందిన మొహమ్మద్ మోహిజ్ ఖాన్, అస్మి కాలనీకి చెందిన సయ్యద్ అహ్మద్ అమీద్ హుస్సేన్ ఇద్దరు స్నేహితులు కలిసి 2022 /2023 లో క్రిప్టో కరెన్సీ పేరుతో స్పెయిమ్ ఎవర్ గ్రీన్ కంపెనీ పేరుతో మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందా ప్రారంభించారు.

తమ కంపెనీలో తక్కువ పెట్టుబడిలు పెట్టిన వారికి ఎక్కువ లాభాలతో వాటా ఇస్తామని ప్రచారం చేస్తూ మీరు నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలలో సభ్యులతో గుట్టు చప్పుడు కాకుండా సమావేశాలు నిర్వహించారు. అనంతరం వీరు ప్రజల వద్ద నుండి డబ్బులు దండుకొని ఏ విధంగా మోసం చేశారని వివరాలను నిజామాబాద్ సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్) ఏసీపీ నాగేంద్ర చారి తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మోసగాళ్ల వివరాలను ఆయన వెల్లడించారు. తమ కంపెనీ యూఎస్ డాలర్లను ట్రేడింగ్ చేస్తుందని, హైదరాబాద్ ప్రాంతంలో భారీగా కంపెనీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలను నమ్మిస్తూ వారి వద్ద నుండి వాటా రూపంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు.

అంతే కాకుండా వీరి వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడులుగా పెట్టిన వ్యక్తులను థాయిలాండ్, గోవా లాంటి ప్రాంతాలకు తీసుకువెళ్లి అక్కడ వారిని ఎంజాయ్ సైతం చేయించినట్లు ఏసిపి వెల్లడించారు. అంతేకాకుండా ఢిల్లీ , ఉత్తర ప్రదేశ్ తోపాటు ఇతర చాలా చోట్ల వీరు ఆఫీస్లను ఏర్పాటు చేసి తమ ఏజెంట్ల ద్వారా ప్రజలతే డబ్బులు పెట్టుబడులుగా పెట్టించినట్లు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో 125 మంది వద్ద నుండి రూ.8.50 కోట్లు దండుకున్నారు. చివరకు నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తనను ఈ కంపెనీ వారు మోసం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు.

అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దేశాల మేరకు ఈ కేసును తమకు అప్పగించడంతో దర్యాప్తులో భాగంగా తాము దేశవ్యాప్తంగా ప్రజలను మోసగించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఏసీబీ నాగేంద్ర చారి వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరు పరచన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీసీఎస్ సీఐలు రవీందర్, సురేష్ పాల్గొన్నారు.

# రాజులుగా బతికిన రైతులు.. కాళ్లు పట్టుకునే దుస్థితికి వచ్చారు.. కాంగ్రెస్ పాలనపై ఎర్రబెల్లి ఆవేదన





సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో యూరియా కొరతతో రైతులు గోస పడుతున్నారు. యూరియా కోసం కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుంచే రైతులు క్యూలైన్లు కట్టారు.. అయినప్పటికీ అధికారులు మాత్రం సమయానికి రాలేదు. వచ్చిందే ఆలస్యంగా అంటే.. అందరికీ యూరియా ఇవ్వలేదు. అందరికీ సరిపోయేంత యూరియా లేదని రైతులను వెనక్కి పంపించారు. దీంతో ఆవేదన చెందిన రైతులు.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఫోన్ చేశారు. తమ బాధను ఎర్రబెల్లితో పంచుకున్నారు. వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండల కేంద్రంలోని కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి వెళ్లారు. అక్కడ రైతుల దీనస్థితిని చూసి చలించిన ఎర్రబెల్లి.. అధికారులకు ఫోన్ చేసి రైతుల సమస్యను వివరించారు. రైతులకు సరిపడా యూరియా తక్షణమే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో రాజులుగా బతికిన రైతులు.. ఈ దుర్మార్గ పాలనలో ఎరువుల కోసం అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితికి వచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తెలంగాణలో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుందని విమర్శించారు. ఎరువుల సరఫరాలో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. నాడు కేసీఆర్ హయాంలో ఆరు నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారని అన్నారు.

# నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

ఉత్తర మధ్య బంగాళాఖాతంలో గురువారం ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది పశ్చిమ దిశగా కదులుతూ 26వ తేదీన వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు అనుకుని వాయుగుండంగా మారే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ వాయుగుండం ఈనెల 27వ తేదీ నాటికి దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలను దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమురంభీం ఆసాఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు 26వ తేదీ నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,



మహబూబ్‌నగర్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. దీంతో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు అరెంజ్, ఎల్లో అలర్ట్‌తో వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

సత్యమేవ జయతే


## ఎడిటోరియల్

# దేశం గుండెల మీద కుంపటి



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ సంవత్సరంలో అప్పటి నుండి ప్రతి దేశం బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ప్రతి సంవత్సరం ఈ తేదీ నాడు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటుంది. కొన్ని దేశాలలో 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారిని, ఇంకొన్ని దేశాలలో 5 నుండి 18 సంత్సరాల మధ్యలో ఉన్న వారిని బాల కార్మికులుగా గుర్తిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై, వారికి కనీస అక్షరాస్యతను, వినోదాన్ని కూడా పొందే అవకాశాన్ని ఇవ్వని స్థితిని బాల కార్మిక వ్యవస్థగా చెప్పొచ్చు. ఈ వ్యవస్థలో ఉండే వారిని బాల కార్మికులుగా పిలుస్తారు. శ్రమకు బలైపోతున్న వీరి జీవితాలు మనం సాధించిన అభివృద్ధిని ప్రశ్నిస్తున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ -19కి ముందు 160 మిలియన్ల మంది ఉన్నారు. ఇందులో 63 మిలియన్ల మంది బాలికలు, 97 మిలియన్ల మంది బాలురు ఉన్నారు. ఇందులో ఎక్కువగా 70 శాతం వ్యవసాయ రంగంలోనూ, 20 శాతం సేవారంగంలోను, 10 శాతం ఇతర పరిశ్రమలలో పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాల కార్మికుల ప్రాబల్యం పట్టణ ప్రాంతాల్లో కంటే మూడు రెట్లు ఎక్కువ. అత్యధకంగా సబ్‌సహారాన్ ఆఫ్రికా ప్రాంతంలో 86.6 మిలియన్ల మంది ఉన్నారు. కోవిడ్ 19 వలన అదనపు ఆర్థిక అవసరాలు, పాఠశాలల మూసివేతలు, పెద్దలలో ఉద్యోగం కోల్పోవడం, ఆదాయ నష్టాలు, తల్లిదండ్రుల్లో ఒక్కరుగాని లేదా ఇద్దరూ మరణించడం వలన 2022 సంవత్సరం అంతానికి మరో 8.9 మిలియన్ల మంది కొత్తగా బాల కార్మికులు పెరుగుతారని అంచానా వేసింది. వీరిపై దృష్టి పెట్టకపోతే వీరి సంఖ్య మరింత పెరగొచ్చని తెలిపింది. బాల కార్మికులు ప్రపం చంలోని అంత్యంత పేద దేశాలలో నలుగురిలో ఒకరు ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఈ బాల కార్మికుల సమస్య తొలినాళ్లలో అంటే 16, 17 వ శతాబ్దాలలో తమ పిల్లలను విక్రయించే వారు. కొనుగోలు చేసిన వారు తమ ఇళ్లల్లో పనులు చేయించుకునేవారు. పారిశ్రామిక విప్లవం మొదలైన తరువాత బాల కార్మికులు ఎక్కువయ్యారు. కారణం తక్కువ వేతనంతో ఎక్కువ పనిని పిల్లలతో పరిశ్రమ యజమానులు చేయించుకునేవారు.ఇప్పుడు ఎక్కువగా వ్యవసాయ రంగం, గృహ సంబంధ పనులు, బాణా సంచా తయారీ లోనూ, వస్త్రాలు తయారు చేసే రంగంలోనూ, గనులు, మైనింగ్, బొమ్మల తయారీ, గొడుగులు తయారీలోనూ, వార్తా పత్రికలు ఇంటింటికీ అందించడం లోనూ, బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ, పాడి, మత్స్య, అటవీ రంగాలలో, రిటైల్ గా వస్తువులు అమ్మడంలోనూ, రెస్టారెంట్ లలోనూ, వస్తువులు లోడింగ్, చెత్తను తీయడం, బూట్లు పాలిష్ చేయడం, అసంఘిటిత రంగాలలోనూ, కొన్నిర కాల యంత్రాలు ఆపరేటింగ్ చేయడంలో, ఉప్పు పరిశ్రమ, అద్దాల తయారీ పరిశ్రమలోనూ, ఎక్కువ మంది బాల కార్మికులు ఉన్నారు. తరువాత కాలంలో అన్ని రంగాలలో బాల కార్మికులు పెరుగుతూ వచ్చారు. కొంత మంది పిల్లలతోవారి అభిప్రాయాలతో సంబంధం లేకుండా వేశ్యా వృత్తులలోకి దించుతున్నారు.బాల కార్మికులుగా మారడానికి ప్రధాన కారణం కుటుంబ పేదరికం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇతర కారణాలు.. కుటుంబంలో ఎక్కువమంది వ్యక్తులు ఉండడం, తక్కువ మంది సంపాదనలో ఉండడం. పెద్ద కుటుంబాలు, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడం. ఏదో సమస్యలతో రోడ్ల మీద పిల్లలను వదిలి వేయడం. ఏదో సందర్భంలో తప్పిపోయిన పిల్లలు. తల్లిదండ్రుల నిరక్షరాస్యత, తరచూ పిల్లలతో పని కోసం వలసలు వెళ్ళడం, పాఠశాలలు దూరంగా ఉండడం. వ్యవసాయ రంగంలో పెద్దలకు సాయంగా పిల్లలను తోడుగా ఉంచుకోవడం మొదలైన కారణాలు చెప్పవచ్చు.ఈ విధంగా మనం 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు వున్న వారికి కొన్ని హక్కులు ఉన్నాయి. వీటిని వీరికి అందజేయడంలో కొంత వరకు విఫలం అయినట్లే. హక్కులలో కొన్ని చూసినట్లయితే, అన్ని పరిస్థితులలో లింగ, జాతి, మతం, కులం, హోదాలతో సంబంధం లేకుండా అందరికీ విద్యను అందజేయాలి. ఈ విషయంలో అన్ని దేశాలు అందరికీ విద్యావకాశాలు కల్పించుతున్నాయి. ఇంకా పిల్లలకు వారికి నచ్చిన రంగంలో చదువుకునే హక్కు ఉంది. జీవించే హక్కు, ఆర్థిక సామాజిక, పర్యావరణ, అభివృద్ధి హక్కులు ఉన్నాయి. ఇక మన దేశంలో తీసుకుంటే భారత్ రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15లో వివక్షతకు వ్యతరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21 లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21 (ఎ)లో ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నిర్బంధ ఉచిత విద్యను పొందే హక్కు, ఆర్టికల్ 23లో శ్రమ దోపిడీ నుండి రక్షించబడే హక్కు, ఆర్టికల్ 24లో 14 వయసు లోపు గల చిన్న పిల్లల చేత పరిశ్రమలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియ లలోను పని చేయించరాదు, ఆర్టికల్ 45లో పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం వంటి హక్కులు ఉన్నాయి. అలాగే బాల కార్మిక వ్యతిరేక చట్టం 1986 లో మన దేశం రూపొందించింది.బాల కార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకుపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరంగానూ, మానసికంగానూ, మేధోపరంగానూ, అభివృద్ధి చెందలేరు. త్వరగా అలసిపోవడం వలన అనేక వ్యాధులు గురవుతారు. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చకపోవడం వలన పని చేసే రంగంలో నాణ్యతను కోల్పోయే కారణంగా పని చేసే రంగం నుండి నెట్టబడి నిరుద్యోగులగా తయారవుతారు. అప్పుడు వీరికి ఉపాధి దొరకక దొంగ తనానికి, స్మగ్లర్లుగా, గూండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా, తయారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బాల కార్మిక వ్యవస్థను సరైన సమయంలో నిషేధించాలి. ఆయా దేశాలలో వారి చట్టాల ప్రకారం ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీద చర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి. సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి. మానసిక వైద్యులుచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చెయ్యలేవు. స్వచ్ఛంద సంస్థలు తల్లిదండ్రులకు బాలకార్మికులు వలన కలిగే ఇబ్బందులను తెలియజేయాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించా

# పరిశోధనలో అమెరికా, ఐరోపాలను వెనక్కు నెట్టిన చైనా !



పరిశోధన–అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4), భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు. ప్రకృతి విజ్ఞానం (నేచురల్ సైన్స్)లో అమెరికాను వెనక్కు నెట్టి చైనా ప్రథమ స్థానానికి వచ్చిందన్నది ఒక నివేదిక. "మేలుకో అమెరికా : నవకల్పన ఉత్పత్తిలో అమెరికాను అధిగమిస్తున్న చైనా" అనే శీర్షికతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఐటిఐఎఫ్) ఒక నివేదికలో హెచ్చరించింది. "చైనా నకిలీ సైన్సు పరిశ్రమ" అంటూ ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక పెద్ద నింద మోపింది. ఇవన్నీ ఇటీవల చైనా గురించి వచ్చిన విశ్లేషణలు, వార్తలకు సంబంధించిన అంశాలు. ప్రకృతి విజ్ఞానంలో చైనా తొలిసారిగా అమెరికాను అధిగమించి ఒకటవ స్థానంలో ఉన్నట్లు నేచర్ ఇండెక్స్ పేర్కొన్నది. అగ్రశ్రేణి పత్రికల్లో 2022 సంవత్సరంలో ప్రచురితమైన పరిశోధనా పత్రాల ఆధారంగా ఈ సూచికను రూపొందించారు. ఎనభై రెండు పత్రికల్లో చైనాకు చెందిన వారు సమర్పించిన పత్రాలు 19,373 కాగా అమెరికా నుంచి వచ్చినవి 17,610 ఉన్నాయి. ఏ దేశానికి చెందిన వారైనా ఏ దేశం నుంచి పత్రాలను సమర్పిస్తే వాటిని ఆ దేశాల ఖాతాలో వేస్తారు. ప్రకృతి విజ్ఞాన పరిశోధనా పత్రాల సమర్పణలో చైనా, అమెరికా, జర్మనీ, బ్రిటన్, జపాన్ మొదటి ఐదు స్థానాల్లో ఉండగా మన దేశం పదవ స్థానంలో ఉంది. భౌతిక, రసాయన శాస్త్ర పరిశోధనల్లో 2021లో చైనా మొదటి స్థానంలో ఉంది. తాజా సమాచారాన్ని పరిశీలించినపుడు భూమి, పర్యావరణ శాస్త్రాలలో కూడా తొలిసారిగా అమెరికాను వెనక్కు నెట్టి చైనా ముందుకు వచ్చింది. గత ఏడాది వివరాలను పరిశీలించినపుడు ప్రపంచ అగ్రశ్రేణి 50 పరిశోధన ఉత్పాదక సంస్థలలో చైనా సైన్సెస్ అకాడమీ ఒకటవదిగా ఉండగా మొత్తం 19 చైనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆ జాబితాలో ఉన్నాయి. 2010 నుంచి జాతీయ సమతూకంలో మార్పు ఉన్నట్లు నేచర్ ఇండెక్సు ప్రకటన పేర్కొన్నది. 2018–2020 సంవత్సరాలలో ఉటంకించిన అగ్రశ్రేణి ఒక శాతం పరిశోధనా పత్రాలలో అమెరికా కంటే చైనావే ఎక్కువగా ఉన్నట్లు సైన్సెస్ మరియు టెక్నాలజీ జపాన్ జాతీయ సంస్థ 2022 నివేదిక పేర్కొన్నది. నిజానికి 2018లోనే మొత్తం పరిశోధనా పత్రాల సమర్పణలో అమెరికా, ఐరోపాను వెనక్కు నెట్టి చైనా ముందుంది. 2018 నుంచి 2020 వరకు ప్రపంచ శాస్త్ర పత్రాలలో 23.4 శాతంతో చైనా అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతానికి జీవ శాస్త్ర రంగంలోనే అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది.అమెరికా ఎన్నో శతాబ్దాలు ముందుండి పరుగులు పెడుతుంటే చైనా ఇటీవలనే నడక ప్రారంభించింది. అందుకే ఇప్పటికీ అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు కొన్ని రంగాలలో ముందున్నాయి. నోబెల్ బహుమతులను కొలబద్దగా తీసుకుంటే 403తో అమెరికా, 137తో బ్రిటన్, 114తో జర్మనీ మొదటి మూడు స్థానాల్లో ఉండగా చైనా తొమ్మిదితో 23వ స్థానంలో ఉంది. 2015లో పశ్చిమ దేశాల సైన్సు పత్రికలలో చైనా పరిశోధనా పత్రాలు కేవలం ఏడున్నర వేలు మాత్రమే ప్రచురణకు నోచుకోగా అమెరికా నుంచి 21 వేల వరకు ఉన్నాయి. 2020 అమెరికా పత్రాలు స్వల్ప తేడాతో స్థిరంగా ఉండగా తరువాత తగ్గటం ప్రారంభమైంది. మరోవైపున అచిర కాలంలోనే చైనా దాన్ని అధిగమించింది. పశ్చిమ దేశాల పరిశోధనా సంస్థలు కొన్ని రంగాలలో తప్పనిసరైతే తప్ప చైనా లేదా మరొక వర్ధమాన దేశంతో సహకరించటం లేదన్నది తెలిసిందే. కొత్తవాటిని కనుగొనటం కాకుండా ఉన్నవాటిని కాపీ కొడుతుందని ఇప్పటికీ చైనా గురించి చెప్పేవారు మనకు కనిపిస్తారు. అదే నిజమైతే మిగిలిన దేశాలకూ అలాంటి అవకాశం ఉన్నట్లే, మరి అవెందుకు ఆ పని చేయటం లేదు ? మన దేశంలో దొంగ డిగ్రీలు, చివరికి పిహెచ్‌డి థీసిస్‌లను కూడా కొనుక్కొని పట్టాలు పొందవచ్చు కనుక అనేక మంది చైనా గురించి జరుగుతున్న ప్రచారాన్ని నమ్మటంలో వింత లేదు. వాషింగ్టన్ డి.సి కేంద్రంగా పని చేస్తున్న ఐటిఐఎఫ్‌కు చైనా మీద ఎలాంటి ప్రత్యేక అభిమానం ఏమీ ఉండదు, అది అమెరికా లోని ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన నివేదికలో అమెరికా పాలక వర్గానికి ఒక హెచ్చరిక చేసింది. చైనాను ఒక నవకల్పన దేశానికి బదులు అనుకరించేది అని తక్కువగా అంచనా వేస్తే తనకు తానే ఆపద కొనితెచ్చుకున్నట్లు అవుతుందని పేర్కొన్నది. 2020 నాటికి అంతర్జాతీయ పేటెంట్ కుటుంబాల (అమ్మా, నాన్న, పిల్లలు కుటుంబం అన్నట్లే, ఒక పేటెంట్ దానికి అనుబంధంగా పేటెంట్లు ఉండటాన్ని కూడా కుటుంబంగా పరిగణిస్తారు) సంఖ్య అమెరికా కంటే చైనాకు చెందినవి ఐదు రెట్లు ఉన్నట్లు చెప్పింది. నవకల్పనలో అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరించాలని విధాన నిర్ణేతలకు సూచించింది. మేడిన్ చైనా 2025 వ్యూహం ప్రకారం ఆ దేశం ముందుకు పోతున్నదని కూడా చెప్పింది. పరిశోధనా రంగంలో సాధిస్తున్న ప్రగతిని పేర్కొంటూ 2010లో ఐరోపా సమాఖ్య ప్రకటించిన పరిశోధన–అభివృద్ధి రంగంలో పెట్టుబడుల సూచికలో 1,400 కంపెనీలకు గాను 19 చైనా కంపెనీలుండగా 2020 నాటికి 278కి పెరగ్గా ఇదే కాలంలో అమెరికా సంస్థలు 487 నుంచి 449కి తగ్గాయి. సైన్స్, ఇంజనీరింగ్ పరిశోధనా పత్రాలు 2020లో 7,42,000 కాగా అవి అమెరికా కంటే 123.7 శాతం ఎక్కువని ఐటిఐఎఫ్ పేర్కొన్నది. పేటెంట్ల లైసెన్సు ద్వారా వచ్చే రాబడిలో అమెరికా ఎంతో ముందుంది. చైనాకు 2016లో అమెరికాకు వచ్చే రాబడిలో కేవలం రెండు శాతమే రాగా 2020 నాటికి 12 శాతానికి పెరిగిందని ప్రపంచ బ్యాంకు సమాచారం వెల్లడించింది. సూపర్ కంప్యూటర్లలో 2020 నాటికి 500 అగ్రశ్రేణి వ్యవస్థలకు గాను చైనాలో 214 ఉండగా అమెరికా 113 మాత్రమే ఉన్నాయి. పారిశ్రామిక రోబోల వినియోగంలో 2010 అమెరికాతో పోలిస్తే పదికి ఒకటి ఉండగా ఇప్పుడు అమెరికాతో సమంగా ఉన్నాయి. గణనీయ పురోగతి ఉన్నప్పటికీ చైనా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఐటిఐఎఫ్ పేర్కొన్నది. ఎలక్ట్రిక్ బ్యాటరీలు, హైపర్‌సోనిక్, 5జి, 6జి, నానో స్కేల్ మెటీరియల్స్, సింథటిక్ బయాలజీ వంటి కొన్ని రంగాలలో తిరుగులేనిదిగా ఉన్న చైనా 44 సాంకేతిక పరిజ్ఞానాల్లో 37లో ముందున్నదని ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ అనే మేథో సంస్థ 2022 నివేదికలో పేర్కొన్నది. మిగిలిన ఏడింటిలో అమెరికా ముందున్నట్లు తెలిపింది. ప్రపంచంలోని పది అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలు చైనాలో ఉన్నాయని, అమెరికా కంటే తొమ్మిది రెట్లు పరిశోధనా పత్రాలను అవి రూపొందిస్తున్నట్లు , సీ జిన్‌పింగ్, అంతకు ముందున్న నేతల మార్గదర్శకత్వంలో ఈ కృషి కొనసాగుతున్నదని పేర్కొన్నది. అణ్వాయుధాలను మోసుకుపోగల హైపర్ సోనిక్ క్షిపణులను 2021లో పరీక్షించిన తీరును చూసి అమెరికా గూఢచార సంస్థలు ఆశ్చర్యపడనవసరం లేదని, గడచిన ఐదు సంవత్సరాలలో ప్రపంచంలో పెద్ద ప్రభావం కలిగించే మొత్తం పరిశోధనా పత్రాల్లో 48.49 శాతం ఒక్క చైనా నుంచే ఉన్నట్లు ఆస్ట్రేలియన్ సంస్థ పేర్కొన్నది.పరిశోధనల్లో వివిధ దేశాల మధ్య సహకారం కొత్తదేమీ కాదు. సహకరించిన వారెవరైనా ఏ దేశానికి చెందిన వారు పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తే దాన్ని ఆ దేశ ఖాతాలో వేస్తారు. చైనా నుంచి వస్తున్న పరిశోధనా పత్రాలు ఇతరుల సహకారంతో సమర్పిస్తున్నవని కొందరు చైనాను తక్కువ చేసి చూపేందుకు చూస్తున్నారు. రెండవది చైనా తమ పరిశోధన అంశాలను తస్కరిస్తున్నారని నిందిస్తున్నారు. మన దేశంతో సహా అనేక దేశాల సంప్రదాయ విజ్ఞానాన్ని అమెరికా, ఐరోపా దేశాలు అపహరించి తమ పేరుతో మేథో సంపత్తి హక్కులు పొందాయి. అందుకు ఒక చక్కటి ఉదాహరణ మన దేశం నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు చెబుతున్న పసుపు మీద అమెరికా పేటెంట్ హక్కు దఖలు పరచుకుంది. దాని మీద మన దేశం చట్టబద్ధమైన పోరాటం చేసి విజయం సాధించింది. ఇలాంటి అవకాశం ఏ దేశానికైనా ఉంది. కొందరు ఆరోపిస్తున్నట్లు చైనా కూడా అలాంటి పని చేస్తే దాన్ని కూడా కోర్టులకు లాగవచ్చు. ఎవరి విజ్ఞానాన్ని వారు పరిరక్షించుకోవచ్చు. విద్యుత్ బల్బును కనుగొన్నది ఎవరని అడిగితే ఠకీమని చెప్పే జవాబు థామస్ ఎడిసన్ అని వస్తుంది. కానీ ఎడిసన్ కంటే ముందే అనేక మంది దాని మీద పరిశోధనలు చేశారు, బల్బులను రూపొందించారు. దాని కొనసాగింపుగా ఎడిసన్ తన పరిశోధనలను జోడించి ఆ బల్బును వాణిజ్యపరంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించిన క్రమం గురించి పేటెంట్ పొందాడు. దాంతో పేరు అతనికి వచ్చింది. ఆ పరిశోధనలో అనేక మంది ఎడిసన్‌కు సహకరించారన్నది గమనించాలి. మరొకరెవరూ తదుపరి పరిశోధనలు చేయకూడదు, ఎడిసన్ లేదా అతని వారసులు మాత్రమే చేయాలంటే ఈ రోజు ఇన్ని రకాల బల్బులు వచ్చి ఉండేవి కాదు. పరిశోధనలకు మూలం అంతకు ముందున్న తరాల విజ్ఞానమే అన్నది తెలిసిందే.

చైనా శాస్త్రవేత్తల పరిశోధనల్లో పెద్దగా పస ఉండదు, నాసిరకం, ఇతరులు చేసిన వాటిని అటూ ఇటూ మార్చి నూతన పరిశోధనల పేరుతో సమర్పిస్తున్నారు, ఒకే వనరు నుంచి కాపీ పరిశోధనలు వస్తున్నాయి, ఇతరులు బొమ్మలను మరో కోణంలో కొత్తవిగా చూపుతున్నారు అనే ఆరోపణలు చేస్తున్నారు కొందరు. చైనాలో ఉన్న అవినీతిని తొలగించేందుకు ఎలాంటి కఠిన శిక్షలను అమలు చేస్తున్నారో తెలిసిందే. పరిశోధనా రంగంలో ఉన్నవారు కూడా అవినీతికి పాల్పడితే వారి నుంచి వచ్చిన వాటిని అంతర్జాతీయ సమాజం పక్కన పెట్టవచ్చు. పరిశోధనలను ప్రోత్సహించే క్రమంలో ప్రచురించిన పత్రాల ప్రాతిపదికన చైనా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించిన కారణంగా కొందరు అవినీతికి పాల్పడి ఉండవచ్చు తప్ప మొత్తంగా నకిలీ అనే వారిని చేసేదేమీ లేదు. ఇప్పుడు అలాంటి ప్రోత్సహకాలను నిలిపివేసింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి వాస్తవం, సాధిస్తున్న అద్భుతాలు నిజం. ఈ పూర్వ రంగంలో చైనా మీద బురద జల్లేందుకు కుహనా శాస్త్ర పరిశ్రమ పేరుతో వారినీ వీరిని ఉటంకించి ఫైనాన్సియల్ టైమ్స్ ఒక కథను అల్లింది. చైనాదంతా బోగస్ అని అమెరికా ఇతరులను నమ్మించేందుకు ప్రచారం చేయవచ్చు తప్ప దాన్ని వారే నమ్మటం లేదు. చైనాతో పోటీని తట్టుకొనేందుకు వచ్చే పది సంవత్సరాల్లో శాస్త్ర పరిశోధనలకు రెండు వందల బిలియన్ డాలర్లను అధ్యక్షుడు జో బైడెన్ నిధుల మంజూరు చేసేవాడే కాదు. ఇంతవరకు ప్రపంచంలో చైనా గురించి చేసినన్ని తప్పుడు ప్రచారాలు మరొక దేశం గురించి లేవంటే అతిశయోక్తి కాదేమో! ఎవరు అవునన్నా కాదన్నా చైనా నేడు సాంకేతిక, ఆర్థిక రంగాల్లోనే కాదు, శాస్త్ర రంగంలో కూడా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలను సవాలు చేస్తూ ముందుకు పోతోంది. అది కూలిపోవాలి, పేలిపోవాలని ఎన్ని దుష్ట కోరికలు కోరుకున్నప్పటికీ, కూలుతుందని తేదీలు, సంవత్సరాలను ఉటంకించినప్పటికీ అలాంటి జాడలేమీ లేవు. అనేక రంగాలలో ముందుకు పోవటానికి జనానికి జవాబుదారీగా ఉండే కమ్యూనిస్టు భావజాలం కలిగిన శక్తులు అక్కడ అధికారంలో ఉండటమే కారణం. దోపిడీ లేని మరో సమాజ నిర్మాణం సాధ్యమే అని నిరూపించేందుకు కమ్యూనిస్టులు ముందుకు పోతుండగా అడ్డుకొంటున్న ప్రతిసారీ ఆటంకాలను అధిగమించి ముందుకు పోతున్నది. ఆ క్రమంలో ఉన్న లోపాలను చైనా ప్రభుత్వం, పార్టీ కూడా దాచుకోవటం లేదు. వాటిని అధిగమిస్తూ, అందుకు పాల్పడిన వారిని కఠినంగా అదుపు చేస్తూ జగన్నాథ రథం ముందుకు పోతున్నది. పరిశోధన–అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4) భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు.

# చే అంటే... ప్రశ్నించడమే...



ప్రపంచ మానవాళి విముక్తి కోసం...భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా...అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా...ఆఖరి క్షణం వరకూ పోరాడిన ధీరుడు, కోట్లాది మంది యువత గుండెల్లో నిలిచిన గెరిల్లా యోధుడు చే గువేరా.

చే...ఒక గెరిల్లా విప్లవకారుడు, మనస్సున్న డాక్టర్, మహాకవి, గొప్ప రచయిత, ప్రాణం ఇచ్చే స్నేహితుడు, మిలటరీ వ్యూహకర్త, క్యూబా విముక్తి యోధుడు, చదరంగంలో గ్రాండ్ మాస్టర్, అన్నింటికీ మించి అమెరికా సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కోణాలు చేగువేరాలో చూడవచ్చు. ఆయన జీవితమే నేటి యువతరానికి ఆదర్శం.చేగువేరా అర్జెంటీనా లోని రోసారియోలో 1928 జూన్ 14న ఎర్నెస్టో గువేరా లించ్, సెలియా దంపతులకు జన్మించాడు. బ్యూనస్ అఫ్ ఎయిర్స్ విశ్వవిద్యాలయంలో వైద్యశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. 1949 లోనే అర్జెంటీనాలో ఒంటరిగా, తర్వాత 1952లో మిత్రుడు ఆల్బర్ట్ గ్రినిడాతో కలిసి లాటిన్ అమెరికా మొత్తాన్ని మోటారు బైక్ యాత్ర ద్వారా చుట్టేశాడు. అప్పుడే అమెరికన్ సామ్రాజ్యవాద కంపెనీలు ప్రజలను ఎలా దోచుకుంటున్నాయో చేగువేరాకు అర్థమైంది. ఈ దోపిడీని అరికట్టాలని, పేద ప్రజలకు అండగా నిలబడాలని మోటారు సైకిల్ యాత్రలోనే ఒక నిర్ణయానికి వచ్చాడు. వైద్యుడిగా కొంతమంది రోగులకు వైద్యం చేసే బదులు సమాజానికి పట్టిన అత్యంత ప్రమాదకరమైన జబ్బును వదిలించాలనుకున్నాడు. ఇదే సమయంలో గ్వాటెమాలా దేశంలో జాకెబ్ అర్బెంజ్ ప్రభుత్వం ప్రజలకు అనుకూల నిర్ణయాలు తీసుకుందని అమెరికన్ సామ్రాజ్య వాదులు సిఐఏ కుట్ర ద్వారా ప్రభుత్వాన్ని కూల్చడాన్ని ప్రత్యక్షంగా చూశారు. అక్కడినుండి మెక్సికో చేరుకున్నారు 1955లో ఒక రాత్రి వేళ క్యూబాలో బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవ సారథి ఫైడెల్ క్యాస్ట్రోతో కలిసి నడవాలని నిర్ణయించుకు న్నాడు. ముందు డాక్టర్‌గా సాయుధ దళంలో చేరాడు. 1956లో క్యాస్ట్రో రూపొందించిన సాయుధ తిరుగుబాటు పథకాన్ని అమలు చేయడానికి గ్రాన్మా అనే పడవలో చేగువేరాతో సహ 81 మందితో గెరిల్లా పోరాటానికి క్యూబాకు బయలుదేరారు. గెరిల్లా పోరాటం సందర్భంగా దళానికి డాక్టర్‌గా బయలుదేరిన చేగువేరా పరిస్థితిని బట్టి ఫైటర్ అయ్యాడు. శత్రువుల వ్యూహాలను పసిగట్టి ఎత్తులకు పై ఎత్తులు వేసి శత్రువు సైన్యాన్ని చిత్తు చేశాడు. అనతికాలంలోనే కమాండర్ అయ్యాడు. శాంతక్లారాలో తిరుగుబా టుతో బాటిస్టా ప్రభుత్వానికి చావుదెబ్బ తగిలింది. 1959లో క్యూబాలో విప్లవం విజయవంతమైంది. హవానాలో విజయోత్సవ ర్యాలీలో క్యాస్ట్రో తో కలిసి చే పాల్గొన్నాడు. క్యూబా ప్రభుత్వంలో పారిశ్రామిక విభాగం అధ్యక్షుడిగా, క్యూబా బ్యాంకు అధ్యక్షుడిగా, పారిశ్రామిక మంత్రిగా వివిధ బాధ్యతలు నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. తన లక్ష్యం ఇంతటితో ఆగదని ప్రపంచ దేశాలను విముక్తి చేయాలనే సంకల్పంతో 1965లో క్యూబా వదిలి కాంగో అక్కడ నుంచి టాంజానియా, జెకోస్లోవేకియాలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. 1966లో బొలీవియా దేశంలో నాకహుజ్ ప్రాంతాల్లో సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. కంటి మీద కునుకు లేని అమెరికా సామ్రాజ్యవాదులు ఎలాగైనా చేగువేరాను చంపాలని, లేకపోతే తమ ఆటలు సాగవని గ్రహించారు. 1967 అక్టోబర్ 9న లా హిగెయెరా పట్టణంలో ఒక చిన్న గదిలో చేగువేరాను బంధించి చంపారు అమెరికన్ సామ్రాజ్యవాదులు. చేగువేరాను భౌతికంగా లేకుండా చేసి చివరకు ఆయన శవాన్ని కూడా దొరకకుండా చేశారు. కానీ ఈ రోజు కోట్లాది యువత గుండెల్లో, ప్రశ్నించే ప్రతి గొంతులో, అన్యాయాన్ని ఎదిరించే ప్రతి పిడికిలిలో చేగువేరా స్ఫూర్తి వుంటోంది. ఇస్తోంది. కేవలం 39 ఏళ్ల వయసులోనే కార్మిక, కష్టజీవుల రాజ్యం కోసం, ఈ దోపిడీ సమాజాన్ని కూల్చేయడం మినహ మరో మార్గం లేదని నమ్మి దాని కోసం తన ప్రాణాలను సైతం బలిపెట్టాడు. అందుకే చేగువేరా అంటే విప్లవం, చేగువేరా అంటే చైతన్యం, చే గువేరా అంటే ప్రశ్నించడం, చేగువేరా అంటే సమానత్వం, చేగువేరా అంటే నియంతృత్వ పాలనకు చరమ గీతం. క్యాస్ట్రో మాటల్లో చెప్పాలంటే చేగువేరా ఒక అసాధారణ సామర్థ్యం గల ఒక సేనాని. యుద్ధక్షేత్రంలో ఏ మాత్రం భయపడకుండా దూసుకెళ్లడం చేగువేరా సహజ లక్షణం.1964లో చేగువేరా తన కూతురికి లేఖ రాస్తూ ఇలా అంటాడు–ప్రపంచంలో ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా స్పందించగలగాలి. నేడు ఈ మాటే కోట్లాది మంది యువతకు ఆదర్శంగా మారింది. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని, అణచివేతను యువత ప్రశ్నించాలి, తీవ్రంగా నిరశించాలి. నేడు చేగువేరా జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే ఘన నివాళి ఇదే.

# తొలితరం దళిత సంస్కృత పండితురాలు

అవి, కులవివక్ష జడలు విప్పుకుని నర్తిస్తున్న రోజులు. దేశ నాయకులని పేరు పడ్డ పెద్ద పెద్ద నేతలంతా దేశ స్వాతంత్ర్యం కోసం గట్టిగా పోరాడుతున్న సాంస్కృతిక చైతన్య ఘడియలవి. ఒక పక్క అంటరానితనాన్ని, దైవాజ్ఞగా కొన్ని పేద సమూహాలకు ఆపాదించి, వారిని ఊరికి దూరంగా పారదోలి, జంతువులకన్నా హీనంగా పరిగణిస్తూ, మళ్ళీ వారితో ఇంటా బయటా చెప్పరాని రీతిన ఉచిత చాకిరీలు చేయించుకుంటూ కూడా కడుపునకు ఇంత తిండిపెట్టకుండా, బ్రాహ్మణ ఆధిపత్యం షెడ్యూల్డ్ కులాలను కట్టుబానిసలుగా చేసి హింసిస్తూ, మనుస్మృతిని అమలు చేస్తున్న బాధాకరమైన పరిస్థితులవి.

దళితేతర స్త్రీ విద్య కూడా నిషేధంగా ఉన్న రోజులు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునిక ఆలోచనా విధానం దళితుల్లో ఆశను, మనువాద పెద్దల్లో భయాన్ని కలిగిస్తున్న, ఒక ట్రాన్సిషన్ పీరియడ్. ఆ సమయంలో 1938లో మహారాష్ట్ర, నాగపూర్‌లో ఒక అంటరాని మహర్ కుటుంబంలో జన్మించింది కుముద్ సోంకువార్. కటిక పేదరికం లేకున్నా, అంటరాని ఆడపిల్లగా ప్రతిచోటా అవమానాలు చవిచూసింది. బడికి వెళ్లి చదువుకోవాలనే బలీయ కాంక్ష, తరగతిలోని బ్రాహ్మణ, ఇతర అధిపత్య విద్యార్థుల హేళనాపూరిత వ్యాఖ్యల్ని అధిగమించేలా చేసింది. కుముద్ తండ్రి వకీలు, తల్లి కూడా జ్ఞానవంతురాలు. సామాజికంగా కాస్త బావున్న కుటుంబం అయ్యేసరికి కుముద్ చక్కటి బట్టలు వేసుకొని, శుభ్రంగా ఉండేది. తోటి విద్యార్థుల ఇళ్లకు ఆడుకోవడానికి వెళ్ళిన ప్రతిసారీ కుముద్‌కు అవమానాలే ఎదురయ్యాయి. చూడ్డానికి ఎంతో ఉన్నతస్థాయిలో కనిపించే పెద్ద కులాల స్త్రీలు, కుముద్‌తో తమ కూతుళ్ళని ఆడనిచ్చేవారు కారు. "ఆ అమ్మాయి అంటరానిది, తనను తాకకూడదు, తాకావంటే ఇక ఇంటికి రానివ్వను" అంటూ ఆ పసి మనసులను తల్లులేవిషపూరితం చేయడం చూసిన కుముద్ మనసు వికలమయ్యేది. "నేను ఇంత శుభ్రంగా ఉంటే కూడా నేను అంటరానిదాన్నేనా? నిజానికి వాళ్ళ ఇళ్ళే అశుభ్రంగా ఉంటాయి. ఐనా వాళ్ళు మనల్నే మైల అంటున్నారు." అని ఆలోచించేది.

ఒకసారి సహధ్యాయి సోదరుడి ఉపనయన కార్యక్రమాన్ని కిటికీగుండా చాటుగా చూస్తున్న చిన్నారి కుముద్‌ను, ఆ ఇంటి యజమానురాలు కోపంగా అదిలించిందట. "నీకేమైనా అర్థమవుతుందా, సంస్కృతం? మీ మహర్లకు ఈమధ్య కళ్ళు నెత్తికెక్కుతున్నాయి. ప్రభుత్వాలు మిమ్మల్ని అలా అందలాలు ఎక్కించి చెడగొడుతున్నాయి." అంటూ చిన్నారి కుముద్‌ను వెళ్లగొట్టిందట. "నేను చూడడం వల్ల ఇక్కడ ఎవరికైనా గాయాలయ్యాయా? ఎందుకు తిడతారు" అంటూ ఇంటిదారి పట్టిన కుముద్ ఆ వెంటనే బడిలో సంస్కృతం ప్రధాన సబ్జెక్టుగా తీసుకుని చదవడం ప్రారంభించింది.

కుముద్‌తో క్లాసులో మిగతా పిల్లలు మాట్లాడకపోయినా, అకుంఠిత దీక్షతో మెట్రిక్యులేషన్ పూర్తి చేసింది. క్లాసులోని బ్రాహ్మణ్య టీచర్లు ఎగతాళి చేసినా పట్టించుకోలేదు. ఆపై సంస్కృతంలో బియ్యే, ఎమ్మే కూడా చదవాలనుకొని కళాశాలలో చేరింది. ఆసక్తికరంగా కొందరు సొంత కులాల మేధావులు తనను తేలిగ్గా మాట్లాడారని, ఎంతవరకు ఉండాలో అంతవరకే ఉంటే మంచిదని ఉచిత సలహాలు ఇచ్చేవారని, అలాగే హటేకర్ అనే ఉపాధ్యాయుడు, తనకు సంస్కృతం బోధించిన గోఖలే అనే బ్రాహ్మణ ఉపాధ్యాయుడు తనను ఎంతో ప్రోత్సహించారని, గోఖలే గారైతే ఇంటికి పిలిచి మరీ కష్టంగా ఉన్న పాఠాలను బోధించి, తాను మంచి మార్కులు తెచ్చుకునేలా దోహదపడ్డారనీ, 'అంత్యస్ఫోట్' అనే తన స్వీయకథలో వివరిస్తారు కుముద్.

ఆపై సంస్కృత భాషలో బియ్యే, ఎమ్మే కూడా డిస్టింక్షన్‌లో పూర్తి చేసిన కుముద్‌కు, ఉద్యోగం మాత్రం దొరకడం కష్టం అయింది. "చదవడం ఐతే చదివావు గానీ, ఒక అంటరాని మహిళ దగ్గర సంస్కృతం నేర్చుకోవడానికి ఎవరు వస్తారు? సంస్కృతం దేవుళ్ళ భాష. అది అంటరానివారు నేర్చుకోవడం విడ్డూరం" అంటూ ముఖమ్మీదే ద్వేషం చిమ్మే ఎందరినో కుముద్ ఎదుర్కోవాల్సి వచ్చింది. నాగపూర్ యూనివర్సిటీలో ఎంతో మోడర్న్‌గా కనిపించే ఒక బ్రాహ్మణ ప్రొఫెసర్, తనను చూసినపుడల్లా పైకి తీయగా మాట్లాడుతూనే లోలోపల అయిష్టత ప్రదర్శించేవారనీ, విశ్వ మానవత్వాన్ని పాఠాల్లో గొప్పగా చెప్పినా, ఆచరణలో ఎంతో కులవిద్వేషం ఆయనలో కనిపించేదనీ తన ఆటోబయోగ్రఫీలో చెప్పారు కుముద్.

ఐతే, తాను డిస్టింక్షన్‌లో పాసైనందుకు నాగపూర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ డా.కొల్టే, పూలబొకేతో అభినందనలు పంపారనీ, కానీ, ఆపై తాను ఎన్నో ఇంటర్వ్యూలకు హాజరైనా, తనను ఉద్యోగంలో పెట్టుకోవడానికి ఎవ్వరూ ఇష్టం చూపలేదనీ, కొందరు షెడ్యూల్డ్ కులాల మేధావులు కూడా తనను కించపరుస్తూ మాట్లాడారనీ వివరించారు కుముద్. చదువు పూర్తయి రెండేళ్లయినా ఉద్యోగం రాకపోయేసరికి, ఏకంగా కేంద్రమంత్రి గారికే ఉత్తరం రాశారు కుముద్. స్వతహాగా ధైర్యవంతురాలైన ఆమె, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ కాబినెట్లో మంత్రిగా ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ గారికి తన పరిస్థితి వివరిస్తూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వమూ, పాలనా వ్యవస్థా కలిసి రాజ్యాంగ విరుద్ధంగా తన విషయంలో వ్యవహరిస్తున్నాయో వేదనాభరితంగా వివరించారు ఆ లేఖలో.

జగ్జీవన్ రామ్ ఆ లేఖను ప్రధాని పండిట్ నెహ్రూ ముందు పెట్టగా, ఒక షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతికి గల పట్టుదల చూసి ఆశ్చర్యానికి లోనై, ఆమెకు రూ.250ల నగదు బహుమతిగా పంపడంతో పాటూ, మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలవమని ఉత్తరం రాశారు. అప్పటి మహారాష్ట్ర సీఎం యశ్వంత రావు చవాన్ కుముద్‌కు టెలిగ్రామ్ ఇచ్చి పిలిపించుకుని, "త్వరలోనే మీకు ఉద్యోగం ఏర్పాటు చేస్తాను. ఐతే నిముషాల్లో ఏదీ జరగదు కదా. కాస్త సమయం పడుతుంది. ఈలోపు పరిశోధక విద్యార్థిగా చేరండి" అంటూ ఆమెను నిలబెట్టి ఉపన్యాసం ఇచ్చినపుడు, "సాబ్, మీరు ఇవ్వలేనపుడు ఇవ్వలేను అని చెప్పండి. శుష్క వాగ్దానాలు నాకు అవసరం లేదు. బతుకుదెరువు లేని నేను, పరిశోధన ఎలా చేయగలను?" అని చెప్పి, నిరాశతో తిరుగు ప్రయాణమౌతుంది.

ఒక దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఒక అంటరాని యువతికి అన్ని అర్హతలూ ఉన్నా, ఉద్యోగం ఇవ్వలేకపోయారూ అంటే మనం అర్థం చేసుకోవచ్చు... కులవివక్ష ఏ స్థాయిలో మన భారతదేశాన్ని ఆరోజుల్లో ఆవహించి ఉందో! ఐతే, కుముద్ ఎలా నాగపూర్ యూనివర్సిటీలో సంస్కృత విభాగాధిపతిగా రిటైరయ్యారు? ఎలా ఆమె ఆమె ఎంతో ప్రేమించిన సంస్కృత భాషను కాలేజీల్లో బోధించారు అనే అనుమానం రాక మానదు కదా? కుముద్ ఆపై ఖాళీగా ఉండలేక ఎమ్మే ఇంగ్లీష్ చదవడానికి పూనుకున్నారు. ఆ ఏడాది ఆమె వివాహం చేసుకున్నారు. కులాంతర వివాహం. వివాహమైన రెండు నెలలకే నాగపూర్ ప్రభుత్వ కళాశాలలో అసిస్టెంట్ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. ఇంటర్వ్యూ బోర్డులో ఉన్న డైరెక్టర్ సహస్రబుద్ధే ఆమెను చూడగానే ఉద్యోగానికి సెలెక్ట్ చేశారు. ఆపై నాగపూర్ యూనివర్సిటీలో అనతికాలంలోనే కుముద్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం తెచ్చుకున్నారు.

ఐతే కుముద్ అంటారూ, "నేను కుముద్ సోంకువార్‌గా ఉన్నంతసేపూ నాకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదు. కుముద్ పావడే అయ్యాక, ఉద్యోగాలు నన్ను వెతుక్కుంటూ వచ్చాయి. పెద్ద కులపు భర్త ఇంటిపేరు తనపేరును మాత్రమే కాక, కులాన్ని కూడా మార్చేసిందని, తాను ఎంత శ్రమించి డిగ్రీలు తెచ్చుకున్నా, తాను అంటరాని స్త్రీగానే లెక్కించబడ్డాననీ, కాబట్టే బ్రాహ్మణ్య ఆధిపత్య విద్యారంగంలో తనకు చోటు విస్మరించబడ్డదనీ, తన భర్త యొక్క ఆధిపత్య కులపు పరపతి వల్ల తన అంటరానితనం దాచబడి తనకు ఏమాత్రం కష్టం లేకుండా ఉద్యోగం వచ్చిందనీ, భారతదేశంలో ప్రతిభకు కూడా కులం ఉందని, అంటరాని కులస్తులలో ఎంత ప్రతిభ ఉన్నా, వారిని కుట్రపూరితంగా ఆధిపత్య శక్తులు తొక్కిపెడుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు తన స్వీయ చరిత్రలో. విద్యావేత్త, అలనాటి ఆధిపత్య పీఠాధిపత్యాన్ని తన జ్ఞానంతో సవాలు చేసిన భారతదేశపు మొట్టమొదటి దళిత సంస్కృత పండితురాలు కుముద్ పావడే ఈనెల (జూన్) ఒకటో భౌతికంగా మరణించారు. విద్యావేత్తగానే కాక, సామాజిక వేత్తగా కూడా కుముద్ ప్రభావవంతమైన జీవితం జీవించారు. దళిత స్త్రీల అభ్యున్నతి కోసం చీఖీణఔ అనే సంస్థను స్థాపించి, సేవలందించారు.

నిచ్చెనమెట్ల భారత సామాజిక వ్యవస్థలో, స్త్రీలకు ఏ మాత్రం స్థానం లేని కులవ్యవస్థ పాలనలో, ఒక దళిత మహిళయయ్యుండీ బ్రాహ్మణుల భాషగా చెప్పబడ్డ సంస్కృతాన్ని కష్టపడి చదివి, పట్టుదల, దీక్ష ముందు కులం, మతం నిలబడలేవని నిరూపించిన ధీర వనిత పండిత కుముద్ పావ్డే. వీరినుంచి యావత్ స్త్రీ జాతి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతో ఉంది. ముఖ్యంగా రకరకాల పితృస్వామ్యాల పీడన కారణంగా చదువులో ఇంకా వెనుకబడి ఉన్న దళితవాడల ఆడపిల్లలు, ధీరవనిత కుముద్‌ను ఉదాహరణగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం ద్వారా కులపు కోటను బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది.





# అపర శ్రీనాథులు.. కవి సార్వభౌములు





**పునర్జీవిత శ్రీనాథః అపరాంధ్రీ సరస్వతీ**

**రాశీ భూతాత్మ విశ్వాసః కృష్ణ శాస్త్రీర్మహాకవి :**


శ్రీనాథుని వలె కవి సార్వభౌమ, తిక్కన వలె కవి బ్రహ్మ, రామాయణ మూలాంధ్రీకరణతో ప్రసన్న వాల్మీకి, భారత భాగవతాంధ్రీకరణలతో అభినవ వ్యాస, వేదవేదాంగాల ఔపాసనతో వేద విద్యా విశారద వంటి సార్థక బిరుదాంకితులైన శ్రీశ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారు ప్రాచీనాంధ్ర కవులల్లో ఒకరు. ద్విశతాధిక గ్రంథ కర్తగానే కాక వ్యవసాయం, అశ్వచాలనం, చతురంగం, యజ్ఞ్వార్యణ, అవధాన ప్రక్రియల్లో మరియు పలు పత్రికా సంపాదకునిగా ప్రచురణకర్తగా నిష్ణాతులనిపించుకున్న వీరు, నాటి కవి పుంగవుల అందరిలో తనదైన ముద్ర ప్రదర్శించి, బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేర్గాంచి, నాటి బ్రిటీష్ ప్రభుత్వంచే మహా మహోపాధ్యాయ బిరుదాంకితులైన ఏకైక కవిరాజు.

శ్రీకృష్ణ వరప్రసాదిగా 1899, అక్టోబరు 29న జన్మించి రాజమహేంద్రవరంలో స్థిర నివాసం ఏర్పరుచుకుని నిరాటంకంగా తమ 94వ ఏట స్వర్గస్తులయ్యేంత వరకు స్వహస్తాలతో రచనలు సాగించి సంస్కృతాంధ్ర పండితులైన శ్రీశ్రీ పాద రామాయణ, మహాభారత, భాగవతాది కావ్యేతిహాసాలను మూలానుసారం తెనుగించిన ఏకైక కవి వర్యులు. వారి ప్రముఖ గ్రంథాలలో నాడు శ్రీహర్ష/ శ్రీనాథ ప్రణీత నైషదీయం వంటి ప్రబంధములు, నాటకములు, విమర్శనములు మున్నగునవి ఎన్నో ఉన్నాయి. వారు రచించిన పద్య, గద్య నాటకం బొబ్బిలి యుద్ధం బహుళ ప్రజాదరణ పొంది అనేక వేల మార్లు ఆంధ్రేతర ప్రదేశాల్లో కూడా ప్రదర్శించబడింది. వారి సుదర్శన భవనమునకు విచ్చేసిన అనేకమంది ప్రముఖులల్లో డా. రాధాకృష్ణన్, శ్రీ భీమసేన్ సచార్, శ్రీ శృంగేరి పీఠాధిపతి మొదలైనవారిని నా చిన్ననాట చూసిన జ్ఞాపకాలు మరుపురానివి. ప్రఖ్యాత తిరుపతి వేంకట కవులల్లో ప్రముఖులైన శ్రీ చెళ్లపిళ్ళ వేంకట శాస్త్రీగారికి కూడా గురువర్యులై కవితాలోకానికి ఆదర్శంగా నిలిచిన శ్రీ శ్రీపాద, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆజన్మాంత ఆస్థాన కవిగా గౌరవం పొందిన ఏకైక కవీశ్వరులు. అల్లసారి పెద్దన తరువాత సువర్ణ గండపెండేర సత్కారం పొందిన శ్రీ పాద కాలికి 1933 సం? నాటి సభలో దానిని అలంకరింపచేస్తూ శ్రీచెళ్ళపిళ్ళ ఆశువుగా 'అనితర సాధ్యమయిన భారతాన్వయ పుణ్య చరిత్ర తెల్గుమా సనువెలయించి నార్మగురు సత్కవులీ కవి సార్వభౌముడో!

తన యొక చేతిమీదిగనే తత్కృతి నిర్వహణంబొనర్చె మిం చెను గని గండపెండేరమొనర్చి చేతికొసంగుదు మొక్కొ ! కాలికో! ' అని ప్రస్తుతించారు. తదుపరి వారి అసమాన కవితా విజయభేరితో మణికిరీట ప్రదానం, గజారోహణం, సువర్ణ పుష్పారాధన వంటి అనేక సత్కారాలను, బిరుదులను, ప్రశంసలను ప్రజల, ప్రభుత్వ మరియు రాజాస్థానాల నుండి పొందిన శ్రీ శాస్త్రీగారు ఇంతవరకు ఏ కవి వర్యులూ చేయనివిధంగా తమకు లభించిన అమూల్యములైన మహా మహోపాధ్యాయ ఆస్థానకవ్యాది పతకములతో సహా గౌరవ పురస్కారాలన్నింటినీ ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సమర్పించాలని ఆశువుగా ఆదేశించిన ఏకైక కవి పుంగవులు. తదనుగుణంగా వారి మనుమలు మరియువారసులు అయిన శ్రీ కల్లూరి సత్యనారాయణ మూర్తి, వారి సతీమణి శ్రీమతి సీతామహాలక్ష్మి అవిశ్రాంతంగా శ్రీపాద జీవిత కవితా విశేషాలను అనేక జయంతి సభల ద్వారా కవి పండితుల ప్రోత్సాహంతో వ్యాప్తి చేయడానికి కృషి చేసి శ్రీపాద గౌరవ పురస్కారాలన్నింటిని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ప్రస్తుతం ఇవన్నీ విశాఖ మ్యూజియంలో నిక్షిప్తమై శ్రీపాద జన్మదినాల్లో ప్రజలు సందర్శనార్థం ప్రదర్శించబడుతున్నాయి."గడియకు నూరు పద్యములు కల్పన చేయగా జాలినెంతయోగడు నవధానముల్ సలుపు వాడనయై కవిరాజ నామమునే బడసితి" అని ఘోషించి"నేనె కాని కవిత్వ మెవ్వరును సంధింపంగ లేరన్న చందానంతఒతత" అని అపర శ్రీనాథులై"రాజై రాజుల నెల్లరంగెల్చి రాష్ట్రం బేలి బ్రహ్మర్షియై... వేంకటాధ్వరి సుతుండప్పు కవిబ్రహ్మయై" అని శాసించి"ఒక నన్నయ్యయు ఒక తిక్కన యమాత్యుండొక యెఱ్ఱన తాతానొక శ్రీనాథుడు నొక్క పోతనయు నీయుర్వింబెడంబాసిసకలంకంబుగ గృష్ణమూర్త మహనీయాకారము దాల్చి యాం ధ్రికి సేవల్ పొనరించు రంచు దలతున్ శ్రీపాద వంశోన్నతున్" అని ప్రస్తుతించడిన శ్రీశ్రీ పాద కవితార్ఘురిని ప్రత్యక్షముగా అనుభవించిన శ్రీపాద అభిమానులు, శిష్యులు కనుమరుగవుట వలన వారి జీవిత కవితా విశేషాలను వారి జన్మదిన గ్రంథ విశ్లేషణా కార్యక్రమముల ద్వారా వ్యాప్తి చేయడానికి గత నాలుగేండ్లుగా సాహితీవేత్తలతో అణువంత కృషి జరుగతోంది. శ్రీపాద ప్రపౌహిత్రుడనైనా సమర్థతతో పండిత పుత్రః నానుడి ననుసరించి నేను మన సహధ్యాయులకు, వారి మిత్రబృందాలకు మన ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాప్రపూర్ణ బిరుదాంకితులైన శ్రీ శ్రీపాద కవిసార్వ భౌముల సూక్ష్మ పరిచయ ప్రయాసే ఈ వ్యాస రచనా ధ్యేయం.

– కల్లూరి శ్రీరామ్

# ఆ దేశం మీద జాలిపడు



ఏ దేశ ప్రజలు గొర్రెల్లా ఉంటారో
ఆ జాతిని చూసి జాలిపడు
ఏ గొర్రెల కాపరులు వారిని తప్పుదారి పట్టిస్తారో
ఆ దేశపు బూటకపు నాయకత్వాన్ని చూసి జాలిపడు
ఏ దేశ మేధావులు నోరు విప్పరో
ఏ సద్గుణ సంపన్నులు గాలి కబుర్లతో
గాలితో యుద్ధాలు చేస్తుంటరో
వారినందరినీ చూసి జాలిపడు
అవసరమైనప్పుడైనా గొంతెత్తలేని
జాతి జనుల చూసి జాలిపడు
దాడులు చేసే వారిని పొగడుతూ ఉండడం
హింసిస్తూ, ప్రపంచాన్ని బలవంతంగా
పాలించాలనుకునే ఆంబోతుల్ని – హీరోలనుకుని,
భజనలు చేస్తున్న భక్తుల్ని చూసి జాలిపడు –
తమ భాష తమదే తప్ప, మరో భాష అర్థం చేసుకోలేని
అవివేకులను చూసి జాలిపడు
తమ సంస్కృతీ సంప్రదాయాలు తమవే తప్ప,
ఇంకా వేరేవి కూడా ఉంటాయని
తెలుసుకోలేని మూరు?ల్ని చూసి జాలిపడు
డబ్బే ఊపిరిగా బతికే వారిని చూసి జాలిపడు
బాగా మెక్కి నిద్రిస్తున్న వారిని ఇంకా నిద్రబుచ్చుతున్న
కాపాలాదారుల కపటత్వాన్ని చూసి జాలిపడు
హక్కుల్ని, బాధ్యతల్ని గాలికి వదిలేసే దేశప్రజల్నీ..
వారి దేశాన్నీ... చూసి జాలిపడు!
తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కొట్టుకుపోతున్నా,
మిన్నకుండే వానపాము మనస్తత్వాన్ని చూసి జాలిపడు.
స్వేచ్ఛాలోచనతో తలెత్తుకు సగర్వంగా బతికిన
ఓ నా ప్రియమైన దేశమా? నువ్విప్పుడు నిరంతరం
కన్నీళ్ళెందుకు కారుస్తున్నావ్?

ఖలీల్ జీబ్రాన్ భావానికి కవితా రూపం ఇచ్చింది:
అమెరికన్ కవి లారెన్స్ ఫెర్లిగెట్టి

# దురాగతాలపై దూసిన కవితాస్త్రం




'నేను ఇక్కడి భూమిని.' ఇది సహజంగానే ఆకట్టుకునే కవిత్వ శీర్షిక. సీనియర్ కవయిత్రి శిలాలోలిత కవిత్వం తిరుగుబాటు తత్వం నేర్పుతుంది. వర్తమాన సమాజంలో తను వీక్షించిన, తన మనసుకు గాయమైన ఘటనలను అనుభవాలను కవిత్వంగా రాసే ప్రగతిశీల కవయిత్రి ఆమె. ఆమె కవితాక్షరాలు పాదరసంలా శిల్పవిన్యాసం చేస్తాయి. కవిత్వం నిండా వర్తమాన సమాజం కనబడుతుంది. దురాగతాలు, దుర్మార్గాలు, బాధలు, కన్నీళ్ళు, నిరసనలు.. అనేకానేక ప్రశ్నలు దర్శనమిస్తాయి. ఏ కవిత రాసినా ఎత్తుగడలోనే కవిత్వం గుర్తుండిపోయేలా పరిమళిస్తుంది. 'అప్పుడప్పుడూ ఇలా మనుషులంతా గడ్డ కట్టుకు పోతుంటారు..'... 'నేను ఇక్కడి భూమిని." కవిత్వ సంపుటిలోని తొలి కవిత 'అరికాళ్ళ మంటలు'లో ప్రారంభవాక్యాలవి. 'అమ్మ చేసిన యుద్ధంలో గెలిచాక/ గర్భ సరస్సు నుంచి జీవన సముద్రంలోకి వచ్చిపడ్డాను/ స్త్రీ అంటే కేవలం ప్రశ్న కాదు/ జవాబై నిలబడి నిలదీసే హెచ్చరిక..' ... ఇలా తొలి కవిత్వ పంక్తులే మననం చేసుకునేలా ఉంటాయి. 'స్త్రీ అంటేనే మహాసముద్రం/ లైంగిక వేధింపుల, వివక్షల రెట్టాలెన్ని వేసినా/ ఆమె మనో నిగ్రహం ముందు/ అనంత ప్రవాహంలో కొట్టుకు పోవాల్సిందే..' ఇలాంటి పదునైన వాక్యాలు, నిప్పుకణికలు ఈ కవిత్వంలో కనబడతాయి.బేటీ బచావ్, బేటీ పఢావ్ పథకాన్ని ప్రధాన మంత్రి 2015లో ప్రారంభించారు. బిడ్డ ఆడైనా, మగైనా సమానంగా గౌరవించాలనేది మన నినాదం కావాలని, బాలిక పుడితే మనం పండగ జరుపుకోవాలని, కూతురు పుట్టినందుకు మనం గర్వపడాలంటూ ప్రగల్భాల ప్రకటన చేశారు. 'కూతురితో సెల్ఫీ' అని హడావిడి చేశారు. కానీ, ఈ ప్రభుత్వం అభం శుభం తెలియని బేటీ అసీఫాను రక్షించలేకపోయింది. శిలాలోలిత 'బేటీ బాచావ్' కవితలో ఇలా చెప్పారు.

"ఆయేషా నుంచి ఆసిఫాదాకా/ గుర్తుంచుకోగలిగామా/ ఇప్పుడు మనమొక్కడున్నామని/ శరీరాలని, మెదళ్ళని, హదయాన్ని/ కోల్పోయిన వాళ్ళం కదా!/ ఆలోచన మాత్రం బతికున్నవాళ్ళం కదా!/ తెరిచిన కళ్ళల్లో చూపులని బంధించి/ ఘోరాన్ని తెలియనట్టుగా నటిస్తూ/ 'అంతాబానే వుంది' అనుకుంటూ/ బతుకుతున్న వాళ్ళం కదా!/ మన పాప/ మనింట్లోనే భద్రంగా వుంది కదా అదే చాలు/ అనుకునే సర్దుబాటు జీవితాలివి/ చలించం, ఉద్యమించం/ దు:ఖాలనీ, నిరాశలని, చెప్పలేని నిస్సహాయతలని/ కడుపులోనే దాచేసుకున్నాం./ 'ఆల్ ఈజ్ వెల్' అనేసుకుంటూ/ గొప్పగా బతుకును నటిస్తున్నవాళ్ళం కదా!" అంటూ జనం ప్రేక్షకపాత్రను ఆవేదనతో తీవ్రంగా నిరసించారు. అలాగే, గౌరి లంకేశ్ హత్యోదంతంపై రాసిన కవిత.. 'శిఖరం నేలరాలింది'లో ... "నీకు తెలుసు/ నిజంగా నీకంతా తెలుసు/ ఎవడు దొంగో ఎవడు దొరో/ ఎవరు పీడితులో ఎవరు పీడకులో/ ప్రశ్నించే శిఖరమైనందుకు/ మాటేసి మట్టు పెట్టాడు/ ... నిన్ను భూమి పొరల్లో పాతరేసాననికుంటున్నారు/ రాజ్యమంటే ఇదేనని సవాలు విసురుతున్నాడు/ చిత్రం బహు విచిత్రం/ ధైర్యం ఒరలోంచి నువ్వు విసిరిన అక్షరాలు/ ఊరికే నేలరాలవు నీ నెత్తుటివిత్తనాలు/ మొలకెత్తుతూనే ఉన్నాయి. ఉంటాయి." అని నివాళ్లర్పించారు. ఈ కవిత్వ సంపుటికి శీర్షికగా నిలిచిన "నేను ఇక్కడి భూమిని" ఇలా సాగింది... : "ఈ భూమ్మీద మనుషులు జీవిస్తున్నారు/ పశు పక్ష్యాదులు, చెట్టూ చేమా/ కలగలిసిన ఒక పండుగ/ ఇప్పుడు మనుషులెవరని ప్రశ్న ఇప్పుడు ఉనికి ఏమిటని ప్రశ్న/ ఇప్పుడు నువ్వెవరని, నేనెవరని ప్రశ్న/ కాలి కింది నేల గురించి ఆరా/ నోటికాడి ముద్ద గురించి అనుమానం/ ... ఎటు చూసినా భయం/ ఎక్కడ నిలబడ్డా హద్దులు/ మనిషిని ప్రశ్నగా మిగిల్చి/ మనిషిని అతలాకుతలం చేసి/ కంచెలు కట్టి, ఆంక్షలు విధించి ఉచ్చులు బిగించి/ ఊపిరాడనీయని రాజకీయ వ్యూహం.." దేశంలోని వర్తమానాన్ని కవిత్వానికెత్తి చూపారు. తరువాత, "వందల ఏళ్ళ అనుబంధం నాది/ నా సంభాషణ ఈ నేలంత పాతది/ ఈ గాలి గుసగుసల్లో, ఈ చెట్టూ చేమా పచ్చదనంలో/ ఈ ఆకాశపు ఆత్మీయులతో నేనూ ఓ భాగం." అని స్పష్టంగా పేర్కొన్నారు. "సరిహద్దులు నిర్మిస్తున్న ఈ మనుషుల/ అసలు అంతరంగ మేమిటి?" అని ప్రశ్నించారు. "ఇన్ని ప్రశ్నల మధ్య – అనుమానాల మధ్య/ ఒకే ఒక్క జవాబు– నేను మనిషిని/ నేను ఆకాశాన్ని/ నేను ఇక్కడ గలగల పారుతున్న సెలయేరును/ నేనే ఈ భూమిని, ఇక్కడి భూమిని." అని కుండ బద్దలు కొట్టినట్టు సమాధానమిచ్చారు. ఎంత గొప్ప స్ఫూర్తి నింపుతుందీ కవిత. ఈ కవిత్వం స్త్రీ జీవితాన్ని, జీవన గమనాన్ని, సంఘర్షణని, స్త్రీ దు:ఖాన్ని, బాధల్ని ఎలుగెత్తి చాటింది. ఈ కవిత్వంలోని అనేక బలమైన వాక్యాలు నన్నాకర్షించాయి.

అవి :"బీడు బతుకులన్నీ సారవంతమయ్యే/ రోజుల కోసం ఎదురు చూస్తూ చూస్తూ– ఇలా" (యాస్మిన్)

"కొత్త నీటికీ/ కొత్త బతుకులకీ/ కొత్త ప్రేమమయ లోకాలకీ/ మనం కాక ఇంకెవరు పూనుకుంటారు" (నాచు పట్టిన చెరువులు)

"చల్లటి వెన్నెల దేహమంతా స్పర్శిస్తూ చెబుతుంది కాలమెన్ని గారడీలు చేసినా చివరి గెలుపుమనదేనని" (పాఠం)

"స్త్రీ అంటే మానం మాత్రమే కాదుబీ ఈలోకపు ఆత్మ కూడా" (ఏదైనా చేయాలి)

"అప్పుడప్పుడూ కన్నీళ్ళు వెనక్కుజారి గుండెను నింపుతూ ఉంటాయి (అప్పుడప్పుడూ)

"బిగించిన పిడికిళ్ళను విత్తుతున్నారు అవి తప్పక మొలుస్తాయి" (మీరెప్పుడైనా)

"పురుషాధిక్యం డిసీజ్ కాదు.. అదొక డిజార్డర్" (స్త్రీ–8)

జీవితాన్ని ఉన్నతీకరించడమే సాహిత్యం యొక్క అత్యున్నత కార్యమన్న పాపినేని శివశంకర్ మాట ముమ్మాటికీ నిజమని ఈ కవిత్వం చదివాక మరింత స్పష్టమవుతోంది.

# గురితప్పిన కత్తి



**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు.. తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని తల్లితో కలిసి వెళ్తూ, దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. ఆ యువతిని కాపాడినందుకు ఆమె తండ్రి ఇచ్చే బహుమానాన్ని నిగమశర్మ అనే బ్రాహ్మణునికి వచ్చేలా చేశాడు. ఆ తర్వాత, రత్నకూట నగరానికి చేరుకున్నాడు. అక్కడ రాజు ఇవ్వజూపిన బంగారానికి ఆశపడి, దేవభట్టు అనే బ్రాహ్మణ దంపతులు తమ కుమారుణ్నే బలివ్వబోయారు."అన్నా! చూశావా ఈ దారుణం. నా తండ్రి చివరికి నన్ను బలివ్వడానికి సిద్ధపడ్డాడు" అన్నాడు గుణసాగరుడు గోలుగోలున ఏడుస్తూ. విజయభాస్కరుడు అతణ్ని ఓదార్చాడు. దేవభట్టు ముందుకు వెళ్లి.. "అయ్యవారూ! నేను మీ కుమారునికి అభయమిచ్చాను. అతనికి బదులుగా నన్ను రాజుగారి దగ్గరికి తీసుకు వెళ్లండి. మీ కుమారుడినని చెప్పండి. నన్ను బలి ఇచ్చి, ఆ బంగారు విగ్రహాన్ని పొందండి" అన్నాడు.దేవభట్టుకు ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొన్నాయి. అతడి భార్య ఈ పనికి ముందు ఒప్పుకోలేదు. కానీ, విజయభాస్కరుని పట్టుదల వల్ల ఆమెకూడా సరేనన్నది.**

చివరిలో విజయభాస్కరుడు ఒక షరతు పెట్టాడు. దానిప్రకారం.. 'రాబోయే బహుమతిలో సగభాగం గుణసాగరునికి ఇవ్వాలి. అతణ్ని కూడా మిగిలిన పిల్లలతో సమానంగా చూడాలి'. అందుకు దేవభట్టు దంపతులు ఒప్పుకొన్నారు. ఆ మరునాడు తల్లికి తెలియకుండా దేవభట్టు దంపతుల వెంట వెళ్లాడు విజయభాస్కరుడు. వాళ్లు ముగ్గురినీ తీసుకుని మర్రిచెట్టు వద్దకు వెళ్లాడు చంద్రావలోకుడు. అక్కడ విజయభాస్కరుణ్ని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లూ చేతులను దేవభట్టు దంపతులు పట్టుకున్నారు. మరోక్షణంలో కత్తివేటు పడబోతున్నదనగా.. "ఆగు" అన్న అరుపు వినిపించింది. అప్పుడు ఆ బ్రహ్మరాక్షసుడు.. "రాజా! చూశావా.. ఆ దంపతులిద్దరి కన్నుల్లో చుక్కనీరు లేదు. పైగా వాళ్ల ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. నాకేదో అనుమానంగా ఉంది. ఈ కుర్రాడు వాళ్ల కొడుకేనా? సరిగ్గా కనుక్కో" అన్నాడు హుంకరిస్తూ. చంద్రావలోకుడు కత్తి ఝుళిపించాడు. దేవభట్టు దంపతులు గడగడ వణికిపోయారు. అప్పుడు విజయభాస్కరుడు కల్పించుకుని.. "అయ్యా! నన్ను కొడుకుగా భావించమని నేనే వాళ్లతో చెప్పాను. నేను స్వచ్ఛందంగానే బలి కావడానికి వచ్చాను. ఇందులో వారి తప్పేమీ లేదు" అని చెప్పాడు. "బలి కావడానికి స్వచ్ఛందంగా వచ్చావా? ఎవడవురా నువ్వు" అన్నాడు బ్రహ్మరాక్షసుడు విస్తుపోతూ. "నేను విక్రమార్క మహారాజుగారి మనవడిని. నాపేరు విజయభాస్కరుడు" చెప్పాడతను.

ఆ మాటలు వింటూనే బ్రహ్మరాక్షసుడు కూర్చున్న చోటునుంచి గబుక్కున లేచాడు. విజయభాస్కరుని ముందు సాగిలపడ్డాడు.

"దేవా! బేతాళుడు మా ఏలిక. ఆయనకు ప్రభువు విక్రమార్కులవారు. వారి మనుమలంటే.. మీరు మాకు పూజనీయులు. నా తప్పిదాన్ని మన్నించండి. ఈ చంద్రావలోకుడి వల్లే నాకు మీ దర్శనం కలిగింది. ప్రభూ! నాకు మీ పాదస్పర్శను అనుగ్రహించండి. దానివల్ల శాపవిమోచనం పొందుతాను" అని వేడుకున్నాడు.విజయభాస్కరుని పాదాలను తాకగానే బ్రహ్మరాక్షసుడు తేజోరూపాన్ని ధరించి, అక్కడినుంచి వెళ్లిపోయాడు.

అప్పుడు చంద్రావలోకుణ్ని ఉద్దేశించి.. "రాజా! మీరు చెప్పిన ప్రకారం ఆ బంగారు విగ్రహాన్ని ఈ దంపతులకు ఇప్పించండి" అన్నాడు భాస్కరుడు.

చంద్రావలోకుడు ఆనందంగా అంగీకరించాడు.

"కుమారా! నువ్వు మాకు మహోపకారం చేశావు. నాతోపాటు నా రాజ్యానికి వస్తే నిన్ను సోదరునిలా చూసుకుంటాను" అన్నాడు.

కానీ, ఆ ప్రతిపాదనకు విజయభాస్కరుడు అంగీకరించలేదు. దేవభట్టు ఇంటికి వెళ్లి, తన తల్లిని తీసుకుని ఆ రాజ్యంనుంచి నిష్క్రమించాడు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత శోభావతి అనే పట్టణానికి చేరుకున్నాడు.

ఆ పట్టణాన్ని ఏలే యశస్కరుడు సహృదయుడు అని తెలుసుకుని, ఒకనాడు కొలువు కూటానికి వెళ్లాడు విజయభాస్కరుడు. అతని రూపురేఖలను గమనించిన ఆ రాజు.. "కుమారా! ఎవరు నువ్వు? నీది ఏ దేశం? నీ తల్లిదండ్రులెవ్వరు? ఏపని మీద ఇక్కడికి వచ్చావు?" అని ఔదార్యంతో ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా..

"నా పేరు విజయభాస్కరుడు. నేను క్షత్రియుణ్ని. ఒక కారణం చేత తండ్రికి దూరమై, నా తల్లితో కలిసి ఈ పట్టణానికి వచ్చాను. ప్రస్తుతం ఉద్యోగం కోరి మీ కొలువుకు వచ్చాను. నెలకు నూరు వరహాలు వేతనంగా ఇచ్చి, నీచపు పనులకు వినియోగించకుండా ఉంటే మీ కొలువులో ఉండగలను" అని విజయభాస్కరుడు చెప్పాడు.

"సరే.. నువ్వు కోరినంత వేతనం ఇస్తాను. నీకేం ఉద్యోగం ఇవ్వాలో తరువాత ఆలోచిద్దాం" అని అప్పటికి యశస్కరుడు కొలువు చాలించాడు.

ఆనాటినుంచి రాజోద్యోగులకు ఉచితమైన వేషాన్ని ధరించి, ప్రతిరోజూ కొలువుకు వెళ్లేవాడు విజయభాస్కరుడు. అతనికి ఏ పనీ చెప్పకుండా తన ఎదురుగా కూర్చోబెట్టుకునేవాడు యశస్కరుడు.

అలా కొంతకాలం గమనించిన తరువాత, విజయభాస్కరుని గుణశీలాలను గురించి యశస్కరుడు ఒక అంచనాకు వచ్చాడు. అంతఃపుర రక్షణాధికారిగా నియమిస్తూ ప్రకటన పత్రాన్నిచ్చాడు. విజయభాస్కరుడు బాధ్యతలు చేపట్టాడు. ఆనాటినుంచి అంతఃపురంలో భద్రత కట్టుదిట్టం అయింది. కొద్దిరోజులు అంతా బాగానే గడిచింది.

యశస్కరునికి ముగ్గురు రాణులు ఉన్నారు. మూడురోజులకు ఒకరి వద్ద చొప్పున రాజు తన భార్యలతో గడుపుతుంటాడు. విజయభాస్కరుని రాక తరువాత అంతఃపురంలో పోతుటీగకు కూడా ప్రవేశం లేకుండా పోయింది. స్త్రీలకు సైతం రాకపోకలు సాగించాలంటే అనుమతి తప్పనిసరి అయింది.

యశస్కరుని చిన్నభార్య పేరు మంజువాణి. ఆమెకు సుముఖుడనే మంత్రితో సంబంధం ఉండేది. భర్త తన వద్దకు రానిరోజుల్లో సుముఖుణ్ని రహస్యంగా తనవద్దకు రప్పించుకునేది. కానీ, విజయభాస్కరుని వల్ల మంజువాణి ప్రేమ కలాపాలకు ఆటంకం ఏర్పడింది.దాంతో ఒకరోజు సుముఖుడు స్త్రీవేషం ధరించి, కొన్ని నకిలీ పత్రాలు తయారుచేసి.. అతికష్టం మీద మంజువాణి వద్దకు వెళ్లాడు. తెల్లవారుజామున మళ్లీ స్త్రీవేషంలోనే తిరిగి బయటికి వెళ్లడానికి ప్రయత్నించబోతే.. "తెల్లవారే వరకు బయటికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు" అని విజయభాస్కరుడు అడ్డుకున్నాడు.

అప్పుడు మంజువాణి కలగచేసుకోవాల్సి వచ్చింది. స్వయంగా తానే విజయభాస్కరుడు ఉండేచోటుకు తరలివచ్చి, మంత్రిని ఎలాగో బయటికి పంపగలిగింది. కానీ, విజయభాస్కరుడి రూపలావణ్యాలను చూసేసరికి ఆమెకు కన్ను చెదిరిపోయింది. ఆ రోజంతా ఆమెకు మనసు మనసులో లేదు. రాత్రివేళ పనేమీ లేకపోయినా విజయభాస్కరుడు ఉన్నచోటుకు వెళ్లి, ఏదో ఒకటి కల్పించుకుని మాట్లాడటం మొదలుపెట్టింది. రెండర్థాలు వచ్చే మాటలతో అతణ్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. కానీ, అనుభవ లేమితో విజయభాస్కరుడు ఆమె చెప్పేది సరిగా అర్థం చేసుకోలేకపోయాడు.

"అతడికి ముల్లోకాలనూ మోహింప చేయగలిగిన సౌందర్యం ఇచ్చిన బ్రహ్మదేవుడు.. కాస్తంత రసికత్వాన్ని కూడా ఇచ్చి ఉంటే నాకీ పాట్లు లేకపోవును కదా!" అన్నది రాణి.. దాసిముందు గోడు వెళ్లబోసుకుంటూ.

"మాటలతో లాభం లేనప్పుడు క్రియలోకి దిగడమే!" అని సలహా చెప్పింది దాసి.ఆమె సలహాను అనుసరించి మరునాటి రాత్రి, విజయభాస్కరుడు కత్తి చేతబట్టుకుని పహరా కాస్తుండగా వెనుకమాటుగా వెళ్లి అతణ్ని కౌగిలించుకుంది మంజువాణి. విజయభాస్కరుడు అతిప్రయత్నం మీద ఆమె పట్టు విడిపించుకున్నాడు.

"ద్రోహురాలా! ఎంత పనిచేశావు? నిన్నేం చేసినా పాపం లేదు" అంటూ కత్తి ఎత్తి.. చంపడానికి చేతులురాక దాన్నక్కడే పడేసి విసవిసా వెళ్లిపోయాడు.

కామం తీరకపోతే క్రోధం ఆవేశిస్తుంది. అటువంటి క్రోధం మానవుణ్ని మూఢుణ్ని చేస్తుంది. మంజువాణి అనాలోచితంగానే కిందపడ్డ కత్తిని చేతిలోకి తీసుకుంది. వెళ్లిపోతున్న విజయభాస్కరునిపైకి విసిరింది.

ఆమె దురదృష్టం.. కత్తి గురి తప్పింది. వెనుకవాటున కత్తి వస్తున్నదని గమనించని విజయభాస్కరుడు ముందుకు వెళ్లిపోయాడు. మంజువాణి మందిరంలో దూరడానికి అక్కడే కాచుకుని కూర్చున్న సుముఖుడి గుండెల్లో దిగింది ఆ కత్తి. ఆ దృశ్యం చూసి, మంజువాణి మ్రాన్పడిపోయింది. ఆమె దాసి రంగప్రవేశం చేసి.. మంత్రి సుముఖుని మృతదేహాన్ని ఎత్తి కందకంలో పడదోసింది. ఆ తతంగమంతా పూర్తయ్యేసరికి తెల్లవారింది.

అప్పుడు యశస్కరుని వద్దకు వెళ్లి..

"మహారాజా! విజయభాస్కరుడు చేసిన దుష్కృత్యం చూశారా? మహారాణిగారిపై అత్యాచారం చేయబోయాడు. మాకేం చేయాలో తోచక, మంత్రి సుముఖులవారికి కబురు చేశాం. అతగాడు ఆయనతో ఘర్షణ పడుతున్నాడు. ఏం చేస్తాడో ఏమో.. మీరే కాపాడాలి" అన్నది దాసి.

యశస్కరుడు పరుగు పరుగున వచ్చాడు. అక్కడ ఎవరూ లేరు. ఇంతలో భటులు వచ్చి.. 'సుముఖుల వారి శవం కందకంలో తేలుతున్నది' అని వార్తను అందించారు. దాంతో కోపోద్రిక్తుడైన రాజు సూటిగా విజయభాస్కరుని ఇంటికి వెళ్లాడు. అప్పటికే తన తల్లితో కలిసి, ఆ రాజ్యం విడిచిపెట్టి పోవడానికి సిద్ధమవుతున్న భాస్కరుణ్ని బంధించాడు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టాడు. తన కళ్లముందే దాసి చెప్పిన సాక్ష్యాన్ని విన్న విజయభాస్కరుడు నిశ్చేష్టుడయ్యాడు.

"దీనికి నీ సమాధానం ఏమిటి? నువ్వు నేరం చేయలేదని నిరూపించుకోగలవా?" అన్నాడు యశస్కరుడు.

తను నిరపరాధినని నిరూపించే సాక్ష్యమేదీ లేదు. 'సుముఖుడు ఎలాగూ చనిపోయాడు. ఇకనుంచైనా మంజువాణి బుద్ధి తెచ్చుకుని తన ప్రవర్తన చక్కదిద్దుకుంటే అంతే చాలు!' అనుకున్నాడు విజయభాస్కరుడు. రాజు అడిగినదానికి సమాధానం చెప్పకుండా మౌనం దాల్చాడు. "ఇతడు మౌనంగా ఉండటాన్ని బట్టి నేరం చేసినట్లు తెలుస్తున్నది. ఈ తప్పునకు సరైన దండన ఉరిశిక్ష" అని తన అభిప్రాయం చెప్పాడు న్యాయ మంత్రి.

కానీ, యశస్కరునికి మనసు ఒప్పలేదు.

"ఇతడి ముఖంలో ఎక్కడా అపరాధభావం లేదు. నేరం చేసి ఉంటాడంటే అంగీకరించ లేకపోతున్నాను. ప్రత్యక్ష సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇతడికి ద్వీపాంతరవాస శిక్ష విధిస్తున్నాను" అని తీర్పు చెప్పి, సింహాసనం నుంచి పైకి లేచాడు యశస్కరుడు. బంధితుడైన విజయభాస్కరుణ్ని భటులు సముద్రతీరానికి తీసుకుపోయి ఓడ ఎక్కించారు.

అన్నెంపున్నెం ఎరుగని తన కుమారునికి అంతటి శిక్షపడిందని తెలిసి చారుమతీదేవి కన్నీరు మున్నీరుగా విలపించసాగింది.

ఆ రాత్రికి యశస్కరునికి నిద్రపట్టలేదు. మారువేషం ధరించి పట్టణంలో తిరుగాడసాగాడు. ఒక ఇంటి అరుగుమీద కూర్చుని ఉండగా లోపలినుంచి వినిపించిన ఆ ఇంటివారి మాటలు అతణ్ని ఆలోచనలో పడేశాయి.


"ఆ పిల్లవాణ్ని శిక్షించడం అన్యాయం" అన్నది ఓ స్త్రీ గొంతు.

"అన్యాయం అంటావేమిటి? మహారాణినే చెరబట్టాలని ప్రయత్నించినవాణ్ని శిక్షించరా? రాజుగారింకా మంచివాడు కాబట్టి ఉరి తీయించలేదు" అన్నాడు భర్త.ద"ఆ మంజువాణికి సుముఖుడికి ఉన్న సంబంధం.. మీ మహారాజుకి తప్ప లోకానికంతటికీ తెలుసు. అర్ధరాత్రిపూట అత్యాచారం జరిగితే అంతఃపురంలో ఎవరూ లేనట్లు ఎక్కడో ఉన్న మంత్రిగారికి కబురు చేశారట. ఎక్కడన్నా విన్నామా ఈ విడ్డూరం?! మీకూ, మహారాజుకూ మతి లేకపోతే సరి. నాకే గనక న్యాయాధికారం ఇస్తే తేల్చి ఉండేదాన్ని వీళ్ల సంగతి" అన్నది భార్య. ..ఆ మాటలన్నీ జాగ్రత్తగా విన్న యశస్కరుడు తిరిగి అంతఃపురానికి వచ్చాడు. మరునాడు తెల్లవారుతూనే ఆ భార్యాభర్తలను, విజయభాస్కరుని పొరుగువారిని కూడా కొలువుకూటానికి రప్పించాడు.

ముందుగా పొరుగువారిని ప్రశ్నించి, విజయభాస్కరుని ప్రవర్తన గురించి తెలుసుకున్నారు. వాళ్లంతా ముక్తకంఠంతో అతడు సత్యసంధుడని, ఏ మచ్చలేని గుణశీలాలు కలవాడని చెప్పారు.ఆ తరువాత గతరాత్రి తనకు జ్ఞానోదయం కలిగించిన స్త్రీమూర్తికి నమస్కరించి.. "తల్లీ! నేను న్యాయం చేయలేని అసమర్థుడినయ్యాను. దయచేసి ఈ సమస్య తీర్చు. నీకు అన్ని అధికారాలూ అప్పగిస్తున్నాను" అన్నాడు.ఆమె ముందుగా తబ్బిబ్బు పడ్డా, రాజు ప్రోత్సాహంతో కార్యరంగంలోకి దూకింది. మంజువాణి మందిరంలో శోధించి, సుముఖుడు ఆమెకు రాసిన ప్రేమలేఖలు వెలికి తీసింది. ఆ తరువాత దాసీలను విడివిడిగా ప్రశ్నించి.. వారి సాక్ష్యాలన్నీ ఒకదానికొకటి పొంతన లేవని తేల్చింది. దాంతో యశస్కరుడు హతాశుడైపోయాడు. ద్వీపాంతరానికి పంపిన ఓడను హుటాహుటిన వెనక్కి పిలిపించండని ఆజ్ఞలు జారీ చేశాడు. కానీ, అప్పటికే పరిస్థితి చేయిజారిపోయింది.

## ఎవ్వల కర్మ ఆల్లదే.. అత్యాశకు పోయి బిచ్చపాయినెకు


# బదులు ముక్కు, శెవులు కోయించుకున్న మంత్రి



ఒక రాజ్యానికి రాజు, మంత్రి ఉండెటోల్లు. ఇద్దరు మంచోల్లే! కాకుంటే.. మంత్రే జర ఆశపోతు. పైస అత్తుందంటే.. పానం బోయినా వాయె గానీ పైస గావాలనెటోడు. ఆల్ల రాజ్యంలనే ఒక బిచ్చపాయినె ఉంటుండే. చిన్నప్పుడే ఆని అవ్వ – అయ్య సచ్చిపేయిండ్లు. ఎన్క ముంగట ఎవ్వలు లేకపోయెటాల్లకు.. ఆల్లనీళ్లను అడుక్కుంట బతుకుతుండె. పొద్దుగాల లేవంగనే.. ఇల్లిల్లు తిరుక్కుంట, గంట గొట్టుకుంట అడుక్కుంటుండె. ఇక ఆ రాజ్యానికి రాజు.. కవులు, పండితులు, ఆల్లు ఈల్లు ఎవ్వల్లచ్చినా.. ఉత్తి చేతులతోని వంపెటోడు గాదు. గీ ముచ్చట ఎరుకైన ఆ బిచ్చపాయినె ఎట్లనన్న రాజుతానికి వోయి దానం బట్టాలెనని అనుకున్నడు. పొద్దుగాలనే రాజు తానికి వోయి, గనగన గంట గొట్టిండు. "దానం బట్టనీకి ఎవలో అచ్చిండ్లు. ఆల్లను తోల్క రా!" అంట సిపాయికి జెప్పిండు రాజు. ఆన్ని రాజు తానికి దోల్కవోయిండు సిపాయి. అయితే.. బిచ్చపాయినెకు ఓ ఊతపదముంది. ఎవ్వలు దానం జేసినా.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంటడు. రాజు తానగూడ గట్లనే అంట చెయ్యి జాపిండు. రాజుకు ఆని మాటలు కొత్తగ గొట్టినయి. బటులకు జెప్పి ఆనికి బొచ్చెనిండ పైసలిప్పిచ్చిండు. ఇదంత జూత్తున్న మంత్రికి ఎట్లనో అనిపిచ్చింది. 'ఉత్తి పుణ్యానికి బొచ్చెడు పైసలు దొబ్బుక వోయిండు! ఎట్లనన్న ఆయిన్ని పొతం బెట్టాలె!' అనుకున్నడు. ఆన్ని దగ్గరికి విల్సుకొని.. "రేపు మల్ల రా!" అంట జెప్పిండు. తెల్లారిగూడ రాజు తానికి అచ్చిండు బిచ్చెపాయినె. ఆడు అచ్చేది దూరంకెల్లి జూశిన మంత్రి.. ఆన్ని దగ్గరికి విల్సుకున్నడు. "అరేయ్! నీ నోట్లెకెల్లి కంపు ఆసనత్తందట. నువ్వు రాజుగారి మొకం సూసుకుంట మాట్లాడకు" అంట జెప్పిండు. రాజు తానికి వేయినంక, ఈడు రాజు ఈపుకెల్లి మొకం బెట్టి.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంట మొదలువెట్టిండు. ఎన్కకు తిర్గి మాట్లాడుట్ల రాజుకు కోపం నశాలానికి అంటింది. గదే ముచ్చట మంత్రితోని అన్నడు. మోక ఎప్పుడు దొర్కుతదా అని సూత్తున్న మంత్రి.. "అయ్యా! మీ నొట్లెకెల్లి కంపు ఆసనత్తందట. గందుకే ఈపు దిక్కు దిర్గి మాట్లాడుతుండు" అంట జెప్పిండు. ఆ మాటినంగనే ఆని మీద రాజుకు మస్తు కోపమచ్చింది. పాపమంట దానంజేత్తె.. పతీజంత తీశిండని, ఆనికి బుద్ధి జెప్పాల్నని అనుకున్నడు. ఆన్ని విలిశి.. 'ఈ కాయిదం దెచ్చినోల్ల ముక్కు, శెవులు కోయింద్రి' అంట రాశి, మడ్తవెట్టి ఆనికి ఇచ్చిండు. "దీన్ని దీస్కవోయి తలారికియ్యి. నూరు ఎండి రూపాలిత్తడు" అంట జెప్పిండు రాజు.

ఇగ 'ఎప్పుడా !?' అని కాసుగ్గాసున్న మంత్రి.. ఆడు అవుతలికి రాంగనే ఆని తానికెల్లి కాయితం గుంజుకున్నడు. "చల్!" అంట ఆన్ని అవుతలికి ఎల్లగొట్టిండు. శేతులకచ్చిన కొత్తలు ఎటుగాకుంట వాయెనన్న బాధతోని.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట వేయిండు ఆ బిచ్చపాయినె. మన మంత్రి.. ఎంటనే కాయితం దీస్కోని తలారి తానికి వోయిండు. ఆ తలారాయినె కొత్తోడు. ఆ దినాన్నే కొలవుల జేరిండు.. ఆనికి మంత్రి ఎవలో దెల్వది. మంత్రి ఇచ్చిన కాయితం సదివి.. ఎంటనే ముక్కు, శెవులు గోసి శేతుల వెట్టిండు. లబోదిబో అనుకుంట మంత్రి నెత్తీనోరు గొట్టుకుంట మొత్తుకున్నడు. ఎప్పటి తీర్గనే తెల్లారి అడుక్కునేందుకు రాజు తానికి వోయిన బిచ్చపాయినె ముక్కు, శెవులు మంచిగుండె వరకు రాజు పరేశానైండు. అంతట్లకే ముక్కు, శెవులకు పట్టీలు గట్టుకొని అచ్చిన మంత్రిని సూడంగనె.. ముచ్చటంత అర్తమైంది. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట బిచ్చపాయినె రాజు ముంగట శెయ్యి జాపిండు. కతంత ఎరుకైన రాజు పకపక నవ్విండు.

# అమ్మే తొలి గురువు



పుస్తకాలనూ, మనుషులనూ, పరిసరాలనూ, జీవితాలనూ.. అన్నిటినీ, అందరినీ.. చదవడం మాకు నేర్పింది అమ్మే. అందుకే.. ఆమే మా తొలి గురువు. ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప. అలాగే మా అమ్మలా ఏ తల్లీ ఉండదేమో అన్నంత గొప్ప.. మాకు మా అమ్మ!చిన్నప్పుడు మాకు ఆటల్లో (నే అనుకోండి) ఎవరితోనైనా చిన్నపాటి గొడవొస్తే.. వెంటనే కాకపోయినా, తరువాతైన అమ్మ దగ్గరికి పరిగెత్తి వెళ్లి చెప్పేవాళ్లం. ఫలానా శ్యామల ఇట్లా అన్నదని చెబితే.. అమ్మ ఎందుకనో వెంటనే స్పందించేది కాదు. పనంతా అయ్యాక.. "ఆఁ! ఇప్పుడు చెప్పు.. ఏమైంది?" అని అడిగేది. అప్పటికి మా కోపమో, బాధో సగం చల్లబడేది. మేం మళ్లీ.. 'శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా!' అన్నట్టుగా.. శ్యామల అన్న మాటలు చెప్పేవాళ్లం. అప్పుడు అమ్మ.. ప్రాసిక్యూషన్ లాయర్ లా.. "అసలు ఎక్కడ మొదలైందో చెప్పు! నువ్వు ఏమనకుండనే శ్యామల గట్లెందుకంటది? ముందు లొల్లి ఎట్ల పుట్టిందో చెప్పు!" అనడిగేది. మేం మొత్తం చెప్పాక.. మా తప్పయితే.. "గదే మరి, గట్ల చెప్పు! నువ్వన్న మాట మొదలే చెప్పవేంది? నువ్వు అట్ల అంటె.. గా పిల్ల గిట్లన్నది. నువ్వు అట్ల మాట్లాడుడు తప్పు గాదా! రేపు బడికి పోయినంక శ్యామలతోని చెప్పు.. 'నాదే తప్పయింది' అని సరేనా?" అనేది. ఒకవేళ అవతలి వాళ్లది తప్పయితే.. "సరేలే! నీదేం తప్పు లేదు. ఆ పిల్లకు అట్ల ఎందుకు అనిపించిందో! ఎందుకు అన్నదో! ఇగ ఆ సంగతి ఒదిలిపెట్టు. అట్లని మాటలు గిన బంజేసేవు.. అదింకా తప్పు!" అని చెప్పేది. మాకు శత్రువులే లేరు. ఎవరినైనా కలుపుకొని పోవడమే తప్ప.. గొడవ పెట్టుకోవడం, మాటలు మానేయడం మాకు తెలియదంటే.. అది అమ్మ పెంపకంలోని గొప్పదనమే! అమ్మ మాకు రకరకాల కథలు చెప్పేది. జంతువుల కథలు, రాజుల కథలు, దేశభక్తి కథలు, నీతి కథలు.. ఇలా ఎన్ని చెప్పినా, అందులో మాకు ఉపయోగపడే ఏదో ఒక విషయం తప్పకుండా ఉండేది. అలా లేని మూసకథలు అసలు చెప్పేదే కాదు. మా పిల్లలను కూడా కథలు చెప్పింది అమ్మ. సహజంగా అమ్మకు హాస్యం ఇష్టం. అక్బర్ బీర్బల్, తెనాలి రామకృష్ణ, మౌల్వీ నసీరుద్దీన్ కథలు బాగా చెప్పేది. ప్రతి మామూలు సందర్భంలోంచి ఎంతో కొంత హాస్యం వెతుకుతుంది. ఏ విషయమైనా ఆమె చెప్పే విధానంలోనే నవ్వు వస్తుంది. ఒకసారి మా ఇంటికి బాగా రాత్రయ్యాక బంధువులొచ్చారు. అన్నం అయితే వండుతారు గానీ.. పల్లెటూర్లో అప్పటికప్పుడు కూరలేముంటాయి? ఆపద్బంధువుల్లాగా వడియాలు, మామిడి వరుగులు, చల్ల మిరపకాయలు, చిట్లపొడి, కందిపొడి, ఊరగాయలు ఇలాంటి సందర్భాల్లో పనికి వచ్చేవి. ఉన్న కూరలు మగవాళ్లకు వేసి.. అదనంగా చింతకాయ పచ్చడి వడ్డించింది అమ్మ. వెంటనే అందులో పెద్దాయన.. "ఆహాఁ! గింత రాత్రి అయినా ఎంతమంచి భోజనం పెట్టినవే శకుంతలా! నీచేత ఏది చేసినా అమృతం! గీ చింతకాయ తొక్కు ఇంట్ల ఉంటె ఏ రంది ఉండది. కన్నతల్లి ఉన్నట్టె!" అన్నాడు లొట్టలేసుకుని తింటూ. "అట్లనే గీ కన్నతండ్రిని గూడ తిని చెప్పండి, బాగున్నదో లేదో!" అంటూ మామిడికాయ నిలువ పచ్చడిని కంచంలో వేసింది అమ్మ. కొంచెం సేపటికి ముసలాయనకు విషయం అర్థమై పకాళించి నవ్వాడు. "ఏమి జోకు ఏసినవే మనుమరాలా! పోతన వంశస్తురాలివైతివి. నీక్కూడా కవిహృదయం ఉన్నది" అని అమ్మను మెచ్చుకున్నాడు. ఎవరింటికీ.. వాళ్లు పిలవకుండా భోజనాల సమయంలో వెళ్లొద్దని అమ్మ చెప్పేది. ఎందుకంటే వాళ్లు మనల్ని తినమనకుండా ఉండలేరు. ఒకవేళ అంటే గనక.. అందుకు సరిపడా భోజనం ఉండకపోతే వాళ్లను ఇబ్బంది పెట్టినవాళ్లం అవుతాం! అదే మనింట్లో మనం ఏది తింటున్నా.. ఆ సమయంలో ఎవరైనా వస్తే, వాళ్లకు ఇవ్వకుండా తినొద్దని ఇప్పటికీ చెబుతుంది. మేం ఎవ్వరితోనూ ఒక్కమాట కూడా అనిపించుకోకుండా ఉండాలని అమ్మ కోరిక. చిన్నప్పుడు ఏ ఊరెళ్లినా, బయల్దేరే ముందే..'అక్కడ పిచ్చి వేషాలు వెయ్యం! ఎవ్వరితోనూ లొల్లి పెట్టుకోం! ఏది పెడితే అదే తింటం! గిదే కావాల్నని సతాయించం! పెద్దోళ్లు మాట్లాడుకుంటుంటె అక్కడ ఉండం!' ఇలాంటి ఎన్నో వాగ్దానాలు మా చేత చేయించేది. మేం ఆ లక్ష్మణ రేఖ కొంచెం దాటినా.. అమ్మ చూపులకే భయం వేసి సర్దుకునేవాళ్లం.'మన పిల్లల తప్పులు మనం తెలుసుకుని మందలించి, బుజ్జగించి, తెలియజెప్పి సరిచేయాలి. పిల్లల్ని ఏమీ అనొద్దు అనుకుంటే.. భవిష్యత్తులో లోకం వాళ్లను ఏదైనా అంటుంటే, అప్పుడు మనం చూస్తూ ఉండాల్సి వస్తుంది' అనేది అమ్మచెప్పే సూత్రం. మనవళ్లపైనా, మనవరాలిపైనా ఎంతప్రేమ చూపుతుందో.. అంతగానూ వాళ్లమీద జోకులేసి నవ్వడానికి అమ్మవెనుకాడదు. అమ్మకు జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ! ఇప్పటికీ తొంభై ఏళ్ల వయసులో కనీసం ఎనభై అయిదేళ్ల కిందటి సంగతులు, వ్యక్తుల పేర్లు, ఊర్ల పేర్లు సహా చెబుతుంది. మాన్యులనుంచి సామాన్యులవరకు.. అందరూ, అన్నీ ఆమెకు గుర్తే! అమ్మకు చెట్లంటే ప్రాణం. నీళ్లు చేది పోసి మరీ ఎన్ని చెట్లను పెంచిందో! పుట్టిన పదిహేను రోజులకే తల్లిని పోగొట్టుకున్న అమ్మ.. తండ్రి ప్రేమకూ నోచుకోలేదు. కానీ, తన ప్రేమను నిండుగా, మెండుగా మాకందించింది.

# తాజా ఫ్రూట్స్‌తోనే వేసవిలో ఆరోగ్యం..



## మండే ఎండకు పండే రక్ష

## పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు

మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పాడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.

అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి.

పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథెనిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# సమ్మర్‌లో కళ్ల గురించి ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దు

**వేసవిలో చాలా మంది కేవలం చర్మం, జుట్టు పైనే ఎక్కువగా శ్రద్ధ పెడుతుంటారు. కానీ ముఖ్యమైన కళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. ఉష్ణోగ్రత కారణంగా కళ్లపై ఎలాంటి ప్రభావం పడుతుంది? నేత్రాలను సంరక్షించుకోవడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.**



కళ్లపై దుష్ప్రభావం : వడగాలులు కళ్లపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తీవ్రంగా నీరు కారడం, దురద పెట్టడం, ఎర్ర బారడం వంటి అలర్జీలు ఎక్కువవుతాయి. ఒక్కోసారి రెటీనా, కంటి శుక్లం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడతాయి. కళ్లపై ఒత్తిడి వంటి సీరియస్ సమస్యల వల్ల ఏకంగా కంటిచూపుపై ప్రభావం పడుతుంది. చివరికి చూపు కోల్పోయే ప్రమాదం తలెత్తుతుంది. భారత రెజ్లర్లకు వరల్డ్ రెజ్లింగ్ మద్దతు: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై వేటుకు హెచ్చరిక గ్లాసెస్ పెట్టుకోవడం : సన్ గ్లాసెస్ హానికరమైన యూవీ కిరణాల నుంచి కళ్లను రక్షిస్తాయి. మంచి క్వాలిటీ ఉన్నవాటికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. స్విమ్మింగ్ చేసే సమయంలో కూడా స్విమ్మింగ్ గాగుల్స్ పెట్టుకోవాలి. దీనివల్ల పూల్ లో ఉండే క్రిములు, క్లోరిన్ నుంచి కంటిని రక్షిస్తాయి. స్విమ్మింగ్ పూల్ లో దిగేటప్పుడు కాంటాక్ట్ లెన్స్ ఉంటే వాటిని తీసేయాలి. లేదంటే నేరుగా కార్నియాపై ప్రభావం పడి చూపు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. కళ్లు ఎర్రబారిన, డిశ్చార్జి సమస్య ఉన్న వారు స్విమ్మింగ్ పూల్‌లోకి దిగకుండా ఉంటేనే మంచిది.

మీద ఆట మొదలు... డీ హైడ్రేషన్‌కు చెక్ : డీ హైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలి. ఎక్కువ సంఖ్యలో పానీయాలు తీసుకుంటుండాలి. తాజా పళ్లను, కూరగాయలను తినాలి. విటమిన్ కలిగిన ఫ్రూట్స్ తీసుకోవడంతోపాటు ప్రతిరోజు 7 నుంచి 8 గ్లాసుల నీరు తాగాలి. దీనివల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. పొడి బారడం, ఎర్రబారడం, దురద వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. మధ్యాహ్న ప్రయాణాలు వద్దు : శరీరానికి, కళ్లకు క్రమంగా విశ్రాంతిని ఇస్తుండాలి. 8 గంటల గాఢ నిద్ర ఉండాలి. ఏసీల్లో పనిచేసే వారు, డిజిటల్ స్క్రీన్లను ఎక్కువ సేపు చూసేవారికి కళ్లు ఎప్పటికప్పుడు పొడిబారుతుంటాయి. తద్వారా దురద పెడతాయి. ఒక గంటలో కనీసం 5-10 నిమిషాల పాటు పనికి బ్రేక్ ఇచ్చి కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి. అలాగే వేసవిలో మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు మానుకోవాలి. 12 గంటల నుంచి 2 గంటల మధ్యలో సూర్యకిరణాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వేడి ఎక్కువగా ఉండి చర్మం, కళ్లు దెబ్బతింటాయి. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగుకానీ, టోపీకానీ తీసుకువెళ్లాలి. వేసవిలో చర్మాన్ని రక్షించుకునేందుకు ముఖంపై సన్ స్క్రీన్ లోషన్స్ రాస్తుంటారు. కళ్లకు దగ్గరగా రాసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కళ్లకు అంటితే ఎర్రగా మారి దురద వస్తుంది. కొన్నిరోజులపాటు ఈ సమస్య ఉంటుంది.


# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**



హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.



# బాలి ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. అయితే, ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!






ఇండోనేషియాలోని బాలి అందమైన ద్వీపం అనే సంగతి అందరికి తెలిసిందే. అది ప్రపంచ ప్రసిద్ధిచెందిన గమ్యస్థానం కావడంతో నిత్యం టూరిస్టులతో రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రదేశంలో ఇకపై టూరిస్టులు బైక్ రైడింగ్ చేసే అవకాశం లేకుండాపోనుంది. అందుకు సంబంధించిన చర్యలను అధికారులు త్వరలోనే అమలుచేయనున్నారు. బాలిలో సందర్శనీయ ప్రాంతాలను చూడటానికి టూరిస్టులు ఎక్కువగా మోటార్ బైక్‌లను అద్దెకు తీసుకొని విహరిస్తుంటారు. కొన్ని కారణాల నేపథ్యంలో అధికారులు త్వరలోనే టూరిస్టులకు బైక్ రైడింగ్ బ్యాన్ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. బాలిబాలిని సందర్శించే చాలా మంది టూరిస్టులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పోలీసులకు చిక్కుతున్నారని తెలిసింది. దీంతో పర్యాటకులపై ఎక్కువ మొత్తం ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సమీప భవిష్యత్తులోనే అధికారులు టూరిస్టులపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఈ కొత్త నిబంధన ఎప్పుడు అమలులోకి వస్తుందనే దానిపై స్పష్టత లేకున్నా అది త్వరలోనే అమలుచేయబోతున్నారని తెలిసింది. పర్యాటకులు చాలా మంది వ్యాలిడ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్‌లు లేకుండా, కొన్ని సందర్భాల్లో నకిలీ లైసెన్స్‌లతో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడుతున్నారని తెలిసింది. దీంతో అలాంటి వాటిని అరికట్టాలనే ఉద్దేశంతో స్థానిక ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకురావాలని చూస్తోంది. బైక్ రైడింగ్‌కు ప్రత్యామ్నాయంగా ట్రావెల్ ఏజెంట్లు అందించే కార్లను వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయంపై స్థానిక టూర్ ఆపరేటర్లు పెదవి విరుస్తున్నారు. పెరిగిన ట్రాఫిక్ రద్దీని తోసిపుచ్చలేని పరిస్థితుల్లో.. ప్రతి ఒక్కరూ ఆ ద్వీపంలో తిరగడానికి కార్లను ఉపయోగించడం ప్రారంభిస్తే వాహనాల రద్దీ మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ద్వీపం చుట్టూ అనేక పర్యాటక ఆకర్షణలు, మారుమూల ప్రాంతాలు ఉన్నాయని, వాటన్నింటినీ కార్లలోనే వెళ్లిరావడం కుదరదని అంటున్నారు. అలాంటి ప్రదేశాలకు ద్విచక్ర వాహనాలే ఉత్తమమని సూచిస్తున్నారు. అలాగే ఈ మోటర్‌బైక్‌ల వినియోగంతో టూరిస్టులు సొంతంగా విహరించే అవకాశం ఉంటుందని, దాంతో వారు తక్కువ సమయంలోనే మరిన్ని ప్రదేశాలు తిరిగి రావచ్చని చెబుతున్నారు. కాగా, విదేశీ పర్యాటకులపై అన్నిరకాల మోటర్‌బైక్ రైడింగ్‌లను నిషేధించనున్నారా.. లేక ఈ నిబంధనను అమలు చేయడానికి మరికొన్ని మార్గాలు ఏమైనా ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియరాలేదు. కానీ, ఒక్క విషయం మాత్రం కచ్చితంగా చెప్పొచ్చు. విదేశీ పర్యాటకులు బాలిని సందర్శించేటప్పుడు త్వరలో కఠిన నిబంధనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మీరూ త్వరలోనే బాలికి వెళ్లాలనుకుంటే స్థానిక చట్టాలు, నియమ నిబంధనలను తెలుసుకొని పర్యటించడం మంచిది. అనవసరంగా లేనిపోని పనులు చేసి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దు.

## చలో ఊటీ..

## రూ. 9వేలకే ఆరు రోజుల ట్రిప్. పూర్తి వివరాలు




వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా ఈ ట్రిప్ సాగుతుంది. బెంగళూరు – ఊటీ – మైసూర్ పేరుతో తీసుకొచ్చిన ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..

**మొదటి రోజు:** టూర్‌లో భాగంగా తొలి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభమవుతుంది. యాత్రి నివాస్ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు, బషీర్‌బాగ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరుతుంది. రాత్రంతా ప్రయాణించి ఉదయం బెంగళూరు చేరుకుంటారు.

**రెండో రోజు:** రెండో రోజు బెంగళూరులో లోకల్ సైట్ విజిటింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా బుల్ టెంపుల్, లాల్ బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్ విజిటింగ్ ఉంటుంది. రాత్రి బెంగళూరులోనే బస చేయాల్సి ఉంటుంది.

**మూడో రోజు:** ఇక మూడో రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఊటీ బయలుదేరాల్సి ఉంటుంది. మధ్యాహ్నానికి ఊటీ చేరుకుంటారు. ఆ తర్వాత లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. దొడ్డపెట, బొటానికల్ గార్డెన్ చూడొచ్చు. భోజనం తర్వాత రాత్రి ఊటీలో బస ఉంటుంది.

**నాలుగో రోజు:** టూర్‌లో నాలుగో రోజు ఉదయం మైసూర్ వెళ్తారు. సాయంత్రానికి మైసూరు చేరుకుంటారు. అనంతరం బృందావన్ గార్డెన్ సందర్శన ఉంటుంది. రాత్రికి భోజనం, మైసూరులో బస ఉంటుంది.

**ఐదో రోజు:** ఐదో రోజు ఉదయం 7 గంటలకు మైసూరు లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా చాముండేశ్వరి ఆలయం, మైసూరు మహారాజ ప్యాలెస్, బిగ్ బుల్ టెంపుల్ చూడొచ్చు. అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణం మొదలవుతుంది. రాత్రి మైసూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది.

**ఆరో రోజు:** ఆరో రోజు తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.


**ధర విషయానికొస్తే..**


ఇక ఈ టూర్ ధర విషయానికొస్తే.. నాన్ ఏసీ బస్ ప్యాకేజీ పెద్దలకు రూ. 9,900, 5 నుంచి 12సంవత్సరాల పిల్లలకు రూ.7,920 ఉంటుంది. టూర్ ప్యాకేజీలో వోల్వో బస్సులో ప్రయాణం, నాన్ ఏసీ వసతి కవర్ అవుతుంది.

## యూరప్‌లోని ఆ రెండు దేశాలు ఉద్యోగులకు

# డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి..

యూరప్‌లోని స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ఉద్యోగులకు తీపి కబురు చెప్పాయి. భారీ వేతనంతో పనిచేసేవారికి డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. పూర్తి వివరాల కోసం ఇక్కడ చదవండి.అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు కొవిడ్-19 చాలా మందికి తమవారిని దూరం చేసి ఎనలేని బాధను మిగల్చడమే కాకుండా కొంత మందికి వర్క్ పరంగా కొంచెం రిలీఫ్‌ని ఇచ్చిందనే చెప్పాలి. కరోనా కారణంగా ఐటీ కంపెనీలన్నీ దాదాపు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ కల్పించింది. దీంతో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆన్‌లైన్ వ్యవహారాలు చూసుకునేవారంతా ఇంటి నుంచే పని చేయడం మొదలెట్టారు. అయితే, ఇక్కడ కొంత మంది ఈ వర్క్ ఫ్రం హోమ్ అవకాశాన్ని కూడా తమకు నచ్చిన విధంగా ప్లాన్ చేసుకోవడం ప్రారంభించారు. కరోనా టైమ్‌లో ఇంట్లో నుంచే పనిచేసినా తర్వాత తమకు నచ్చిన చోటుకు వెళ్లి హాయిగా వర్క్ చేస్తూనే వెకేషన్ ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారు.





అలా ప్రత్యేకంగా సెలవులు పెట్టకుండానే తమకు నచ్చిన ప్రదేశాన్ని చూసొస్తున్నారు. అలాంటి వారికే ఇప్పుడు యూరప్‌లోని రెండు దేశాలు డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు ఇకపై ఆయా దేశాలకు వెళ్లి మరీ తమ పనులు కొనసాగించుకోవచ్చు. ఆ విశేషాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

**డిజిటల్ నోమాడ్ వీసాలంటే..**

ఈ కొత్త వీసాల విధానంతో ఉద్యోగులు తమ సొంత దేశంలో కాకుండా ప్రపంచంలోని ఉత్తమ ప్రదేశాల్లో విహరిస్తూ పని చేసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే వర్క్ ఫ్రం అదర్ కంట్రీస్‌గా చెప్పుకోవచ్చు. అందుకు అనుగుణంగానే అనేక దేశాలు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి. తాజాగా ఆ జాబితాలో స్పెయిన్, పోర్చుగల్ చేరాయి. నివేదికల ప్రకారం 30 కన్నా ఎక్కువ దేశాలు పని చేసే నిపుణులకు, స్వయం ఉపాధి చేసుకునేవారికి ఈ 'డిజిటల్ నోమాడ్ వీసా'లను అందిస్తాయి. దీంతో సదరు వ్యక్తులు ఆయా దేశాల్లోని మారుమూల ప్రాంతాల నుండి కూడా పని చేసుకునేందుకు అనుమతిస్తారు.

**అదంత సులువేం కాదు..**

అయితే, డిజిటల్ నోమాడ్ వీసాలు పొందడం అంత సులువైన పనేంకాదు. అందుకు సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినమైనవనే చెప్పాలి. అందులో అతి ముఖ్యమైనది కనీస బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండటం లేదా ఆయా దేశాలను బట్టి మారే నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించడం. ఉదాహరణకు పోర్చుగల్‌ను తీసుకుంటే.. ఆ దేశంలో కనీస వేతనం కన్నా పర్యాటకులు నాలుగు రెట్లు సమానమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉండాలి. అలా ప్రస్తుత కరెన్సీ ప్రకారం లెక్కిస్తే నెలకు ఆ3,040 పోర్చుగల్‌లో సంపాదిస్తే అది మనవద్ద సుమారు ?2.7 లక్షలు కలిగి ఉండాలి. అలా మీరు కూడా ఆ రెండు యూరప్ దేశాల్లో ఎక్కడైనా విహరిస్తూ వర్క్ చేసుకోవాలనుకుంటే అందుకు సంబంధించిన విషయాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

**స్పెయిన్ వీసా కావాలంటే..**

స్పెయిన్ అందించే డిజిటల్ నోమాడ్ వీసా పొందాలనుకుంటే వారు స్వయం ఉపాధి కలిగి ఉండాలి. అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూపించాలి. ఫ్రీలాన్సర్లు వారి పనికి సంబంధించిన రుజువులను, ఆర్థిక వనరులను చూపించాలి. అలాగే స్పెయిన్‌లో కాకుండా ఇతర దేశాల్లో ఉన్న కంపెనీల్లో పనిచేసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి రిమోట్‌గా పని చేయడానికి గల అనుమతులు ఉండాలి. స్పానిష్ సంస్థల నుండి గరిష్టంగా 20 శాతం సంపాదించే వారు కూడా ఈ వీసా పొందడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివసించని వారు, స్పెయిన్‌లో చట్టవిరుద్ధంగా నివసించని వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**అక్కడ ఎంతకాలం ఉండొచ్చు..**

ప్రస్తుతం స్పెయిన్ ఈ వీసాలను ఒక ఏడాది కాలవ్యవధితో అందిస్తోంది. అయితే, ఒక వ్యక్తి స్పెయిన్‌లో టూరిస్ట్ వీసాపై ఉన్నట్లయితే వారు అక్కడి నుండే మూడు సంవత్సరాల పాటు ఉండేందుకు %ఐచీఎ% కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత వారి వీసాను ఐదు సంవత్సరాల వరకు పునరుద్ధరించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. అది కూడా వారు ఏడాదిలో ఆరు నెలల పాటు స్పెయిన్‌లో ఉంటేనే అర్హులవుతారు.

**పోర్చుగల్ వీపా కావాలంటే..**

ఇక పోర్చుగల్ %ఐ%8 డిజిటల్ నోమాడ్ వీసా కోసం ఎవరైనా స్వయం ఉపాధి పొందేవారు, ఫ్రీలాన్సర్లు, వారి పనికి రుజువును చూపించుకోగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిమోట్‌గా పని చేయడానికి అనుమతి ఉండే ఉద్యోగులై ఉండాలి. పోర్చుగల్ బయట ఉన్న కంపెనీల్లో ఉద్యోగి ఎవరైనా అప్లే చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివాసం ఉండని వారు కూడా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు...

**అక్కడ ఎంత కాలం ఉండొచ్చు..**

పోర్చుగల్‌కు వలస వెళ్లాలని చూస్తున్న రిమోట్ కార్మికుల కోసం రెసిడెన్సీ పర్మిట్ కార్డ్ లేదా పాస్‌పోర్ట్ వీసాను అందిస్తోంది. అయితే, ఈ దేశం కూడా డిజిటల్ నోమాడ్ వీసాలను ఏడాది కాలవ్యవధితోనే అందిస్తోంది. మరోవైపు పర్మిట్ కార్డ్ రెండేళ్లపాటు చెల్లుబాటవుతుండగా దాన్ని మూడేళ్లకు పునరుద్ధరించుకునే వెసులు బాటు ఉంది. దీంతో మీరూ ఏదైనా కంపెనీలో పనిచేస్తూ భారీ జీతం పొందుతున్నవారైతే ఆలస్యం చేయకుండా ఈ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు